ప్రజాశక్తి
మంగళవారం 11 ఫిబ్రవరి 2025
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

ముగిసిన నామినేషన్ల పర్వం

◆ ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి 10 మంది నామపత్రాల దాఖలు
◆ నేడు పరిశీలన ◆ 13 వరకూ ఉపసంహరణ గడువు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్

ఈ నెల 27న జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ల సమర్పణ గడువు సోమవారంతో ముగిసింది. చివరిరోజైన సోమవారం పెదపెంకి శివప్రసాద్, సుంకర శ్రీనివాసరావులు నామినేషన్లు వేశారు. దీంతో మొత్తం నామినేషన్లు వేసిన వారి సంఖ్య పదికి చేరింది. నామినేషన్లు సమర్పించిన వారిలో యుటిఎఫ్ బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరి, ఎపిటిఎఫ్ బలపరిచిన పాకలపాటి రఘువర్మ, పిఆర్‌టియు బలపరిచిన గాదె శ్రీనివాసులు నాయుడులతో పాటు కోసూరు రాధాకృష్ణ, సత్తలూరి శ్రీరంగ పద్మావతి, నూకల సూర్యప్రకాష్, రాయల సత్యనారాయణ, పోతల దుర్గారావు, పెదపెంకి శివప్రసాద్, సుంకర శ్రీనివాసరావు ఉన్నారు. మంగళవారం నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. ఈ నెల 13తో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. ఆరోజు నాటికి పోటీలో ఎంతమంది ఉన్నారనేది స్పష్టంకానుంది. ఈ ఉపాధ్యాయ స్థానానికి ఎన్నికల అధికారిగా విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ వ్యవహరిస్తున్నారు.

చివరి రోజు నామినేషన్ వేస్తున్న పి.శివప్రసాద్

ఓటర్లు 22493 మంది
- పోలింగ్ స్టేషన్లు 123

ఉత్తరాంధ్ర జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల తుది జాబితాను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ సోమవారం ప్రకటించారు. ఈ మేరకు ఉత్తరాంధ్రలోని 5 జిల్లాలలో కలిపి మొత్తం 22,493 మంది ఓటర్లు ఉన్నారు. సోమవారం వరకు ఓటర్లు నమోదు కావడానికి అవకాశం ఇవ్వడంతో 1300 మంది ఓటు కోసం కొత్తగా దరఖాస్తులు సమర్పించారు. వాటన్నింటినీ పరిశీలించి 938 మందిని అర్హులుగా నిర్ణయించారు. దీంతో ప్రారంభంలో 21,555 మందిగా ఉన్న ఓటర్ల సంఖ్య 22,493కి చేరింది. మొత్తం ఓటర్లలో పురుషులు 13, 508 మంది కాగా మహిళా ఓటర్లు 8985 మంది ఉన్నారు.

ఇక జిల్లాల వారీగా చూస్తే

శ్రీకాకుళం జిల్లాలో 5035 మంది, విజయనగరంలో 5223 మంది, పార్వతీపురం మన్యం జిల్లాలో 1488 మంది, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 1488 మంది, విశాఖపట్నం జిల్లాలో 5529 మంది, అనకాపల్లి జిల్లాలో 2825 మంది ఉన్నారు. ఐదు జిల్లాల్లో కలిపి 123 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు.

జిల్లాల వారీగా చూస్తే శ్రీకాకుళం జిల్లాలో 31, విజయనగరం జిల్లాలో 29, పార్వతీపురం మన్యం జిల్లాలో 15, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 11, విశాఖపట్నం జిల్లాలో 13, అనకాపల్లి జిల్లాలో 24 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు.

టిడ్కో ఇళ్ల సముదాయాల్లో..

మందిరాల బదులు కమ్యూనిటీ హాళ్లు నిర్మించాలి

రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఇఎఎస్.శర్మ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : టిడ్కో ఇళ్ల సముదాయాల్లో మందిరాలకు బదులు అక్కడి లబ్ధిదారుల ప్రయోజనం కోసం కమ్యూనిటీ హాళ్లను ఏర్పాటు చేయడం మంచిదని రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఇఎఎస్.శర్మ అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు. దానిలోని వివరాలను సోమవారం వెల్లడించారు. 2014-19లో టిడిపి హయాంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పేదల కోసం టిడ్కో సంస్థ ద్వారా నివాసయోగ్యమైన ఇళ్ల సముదాయాలకు శ్రీకారం చుట్టిందన్నారు. ఆ పథకం కింద వేలాది మంది పేద కుటుంబాలకు లాభం కలిగిందన్నారు. అయితే, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి టిడ్కో ఇళ్ల సముదాయాల్లో రామాలయాల నిర్మాణాలకు శ్రీకారం చుడుతున్నట్టు తాజాగా ఓ ప్రకటన చేశారన్నారు. అలా చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుమతి ఉందో, లేదో తెలియదన్నారు. ఈ సందర్భంగా ఇఎఎస్.శర్మ రాజ్యాంగంలోని 15, 25వ ఆర్టికల్స్ కింద ప్రజలకు మతస్వేచ్ఛ ఉన్న విషయాన్ని గుర్తుచేశారు. ఆ విషయం మీద సుప్రీం కోర్టు ప్రభుత్వానికి ఎన్నో మార్లు ఆదేశాలు ఇచ్చిందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ భూముల మీద ఒక మతానికి సంబంధించిన మందిరాలను నిర్మించడం చట్టవిరుద్ధంగా పరిగణించబడుతుందన్నారు. తన ఉద్దేశంలో చంద్రబాబు ప్రభుత్వం టిడ్కో ఇళ్ల సముదాయాల్లో మందిరాల బదులు అక్కడున్న లబ్ధిదారుల ప్రయోజనం కోసం కమ్యూనిటీ హాళ్లను నిర్మిస్తే ప్రజలు లాభపడతారన్నారు.

అటువంటి వాటిని నిర్మిస్తే వారిలో సమైక్యతను ప్రోత్సహించినట్లు అవుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి సమాచారాన్ని వారికి ఎప్పటికప్పుడు అందించే అవకాశం కలుగుతుందన్నారు. అక్కడ అవసరమైతే ప్రభుత్వ సంస్థలు ఆరోగ్య శిబిరాలు వంటివి ఏర్పాటు చేసుకోవచ్చునన్నారు. వాటిలోనే రీడింగ్ రూమ్స్ వంటి సౌకర్యాలు కల్పించవచ్చునన్నారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి రామాలయాల నిర్మాణం మీద దేవాదాయ శాఖ మంత్రి ప్రకటించిన నిర్ణయాన్ని పున్ణ పరిశీలించాలని కోరారు.

అనధికార నిర్మాణాల జోరు !

▶ వార్త 4లో..

నేడు ఇపిఎఫ్ పెన్షనర్ల ధర్నా

▶ వార్త 4లో..

రాష్ట్రస్థాయి అబాకస్‌లో జోషిత్ ప్రతిభ

▶ వార్త 5లో..

ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీల్లో

సతీష్ కుమార్‌కు కాంస్యం

అభినందన కార్యక్రమంలో మాట్లాడుతున్న సతీష్ కుమార్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన 4వ ఓపెన్ ఇండియా ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో నగరానికి చెందిన వాసుపల్లి సతీష్ కుమార్ కాంస్య పతకాన్ని సాధించి సత్తా చాటాడు. ఈ మేరకు సోమవారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో అభినందన కార్యక్రమం చేపట్టారు. ఫౌండేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కిక్ బాక్సింగ్ లీగ్ ప్రెసిడెంట్ టెంకి దుర్గ ఆధ్వర్యాన ఈ కార్యక్రమం సాగింది. ఈ నెల 1 నుండి 5 వరకు జరిగిన ఛాంపియన్ షిప్‌లో 18 దేశాలు పోటీ పడగా ఎపి నుండి ప్రాతినిథ్యం వహించిన వాసుపల్లి సతీష్ కుమార్ సూపర్ హెవీ వెయిట్ విభాగంలో కాంస్య పతకాన్ని సాధించినట్టు దుర్గ తెలిపారు. కాంస్య పతకాన్ని సాధించిన సంతోష్ మాట్లాడుతూ ఈ విజయం సాధించేందుకు ఎంతో కృషి చేశానని, పతకం అందుకోవడం ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. ఏప్రిల్‌లో థాయ్‌లాండ్‌లో జరగనున్న అంతర్జాతీయ పోటీలలో ఇండియా తరపున తాను పాల్గొంటున్నానని, ఆ పోటీలలో బంగారు పతకం సాధించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నానని చెప్పారు. కిక్ బాక్సింగ్ క్రీడా సంఘాల ప్రతినిధులు జివి.రామచంద్రరావు, ఆనంద్ బాలు, నారాయణరావు పాల్గొన్నారు.

ప్రాణదాత యువంత్

◆ అరుదైన వ్యాధితో బ్రెయిన్ డెడ్ ◆ అవయవదానంతో ముగ్గురికి నూతన జీవితం

యువంత్ (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి - ఆరిలోవ : అరుదైన వ్యాధి సోకడంతో బ్రెయిన్ డెడ్ అయిన ఆ బాలుడు అవయవదానం చేసి ముగ్గురికి నూతన జీవితాలను ప్రసాదించాడు. పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలిచాడు. వివరాల్లోకి వెళ్తే.. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాలి ప్రాంతం కాపుగోదయవలసకు చెందిన వాతాడ చిరంజీవులు దంపతులకు ఇద్దరు కుమారులు. గత నెల 29న ఆరో తరగతి చదువుతున్న చిన్న కుమారుడు యువంత్ జన్మదిన వేడుకలకు సిద్ధమవుతున్న తరుణంలో గొంతు నొప్పి రావడంతో స్థానిక వైద్యులను సంప్రదించారు. మొదట సాధారణ సమస్యగా పరిగణించారు. ఎంతకీ నొప్పి నియంత్రణ కాకపోవడంతో శ్రీకాకుళంలోని ఆసుపత్రికి తరలించాలని ఆ వైద్యుడు సూచించారు. అక్కడ ఓ ప్రైవేట్ ఆసుపత్రిని సంప్రదించగా నొప్పి నియంత్రణ కాకపోగా మరింతగా ఆరోగ్యం క్షీణించింది. దీంతో విశాఖపట్నంలోని కెజిహెచ్‌కు తీసుకొచ్చారు. అక్కడ వైద్యులు పరీక్షలు జరిపి అరుదైన గులెన్ బ్యారీ సిండ్రోమ్ వ్యాధిగా గుర్తించారు. కొన్ని రోజులు చికిత్స అందించి మందులు రాసి ఇంటికి పంపించారు. అయితే మరలా ఆరోగ్య పరిస్థితి క్షీణించటంతో శ్రీకాకుళంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి యువంత్‌ను తల్లిదండ్రులు తరలించారు. అక్కడి వైద్యులు తీవ్రంగా శ్రమించినప్పటికీ ఆరోగ్య పరిస్థితిలో ఎటువంటి పురోగతీ కనిపించలేదు. దీంతో వైద్య బృందం యువంత్ బ్రెయిన్ డెడ్ అయినట్లుగా ప్రకటించారు. అదే విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేసి అవయవదానంపై అవగాహన కల్పించారు. వారు అవయవదానం చేసేందుకు అంగీకారం తెలపడంతో ఆ సమాచారాన్ని జీవన్‌దాన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.రాంబాబుకు తెలియజేశారు. ఆయన ఆదేశాల మేరకు బాలుని శరీరంలో పనిచేస్తున్న రెండు కిడ్నీలు, లివర్‌ను సేకరించారు. వాటిని జీవన్‌దాన్ ప్రొటోకాల్ ప్రకారం సీనియార్టీ లిస్టు ఆధారంగా ముగ్గురు వ్యక్తులకు కేటాయించారు. ఒక కిడ్నీని శ్రీకాకుళం ఆసుపత్రికి, మరొక కిడ్నీని, లివర్‌ను విశాఖపట్నంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా అవయవదానానికి ప్రోత్సహించిన వైద్య బృందానికి, అవయవాలు దానం చేసేందుకు ముందుకు వచ్చిన బాలుని తల్లిదండ్రులకు డాక్టర్ రాంబాబు అభినందనలు తెలిపారు.

సుజుకి యాక్సిస్ 125 మోడల్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రభుకిషోర్ తదితరులు

సుజుకి యాక్సిస్ 125 మోడల్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : సుజుకి టూ వీలర్స్ అగ్రశ్రేణి డీలర్ పద్మజ సుజుకి సిరిపురంలోని షోరూం వద్ద సుజుకి యాక్సిస్ 125 సరికొత్త మోడల్‌ను సోమవారం ఆవిష్కరించారు. వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభు కిషోర్, ఎమ్‌డి వరుణ్ దేవ్ కొత్త యాక్సిస్ స్కూటర్‌ను ఆవిష్కరించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ప్రభు కిషోర్ మాట్లాడుతూ సరికొత్త సుజుకి యాక్సిస్ గొప్ప పికప్, గొప్ప మైలేజ్, అత్యుత్తమ నాణ్యతతో లభిస్తుందన్నారు. ఎల్ఇడి డిఆర్ఎల్‌తో క్లాసిక్ అర్బన్ డిజైన్, హజార్డ్ లైట్, కొత్త ఎన్ఇడి టైల్ ల్యాంప్స్, స్మూత్ స్టార్ట్ కోసం వన్ వే క్లచ్, ఉత్తమ పికప్ కోసం 10.2 ఎన్ఎం 5000 ఆర్‌పిఎం టార్క్‌ను పొందుపరిచినట్లు తెలిపారు. మినిమల్ పవర్ లాస్, ఉత్తమ ఎక్సిలరేషన్, తక్కువ ఎమిషన్, ఎన్విరాన్మెంట్ ఫ్రెండ్లీతో పాటు 5.3 లీటర్ల పెట్రోల్ ట్యాంక్ కెపాసిటీ కలదని తెలిపారు. అంతేకాక అందులో పొందుపరిచిన నరికొత్త డిజిటల్ డిస్‌ప్లేలో సర్వీస్ రిమైండర్ అలర్ట్స్, వెదర్ అంబియంట్ అలర్ట్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఆర్సి, పొల్యూషన్ సర్టిఫికెట్ వంటివి సేవ్ చేసుకునేందుకు డిజిటల్ వాలెట్, క్యాలెండర్ రిమైండర్ అలర్ట్స్ వంటి ఆధునిక సదుపాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో వరుణ్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.వినోద్ కుమార్, పద్మజ సుజుకి జిఎం రఫీ, పద్మజ సుజుకి సిబ్బంది కష్టమర్లు పాల్గొన్నారు.

డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్

ఎపిడబ్ల్యుజెఎఫ్ డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) డైరీని సోమవారం విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ ఆవిష్కరించారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఫెడరేషన్ విశాఖ అర్బన్ అధ్యక్షులు పి.నారాయణ ఆధ్వర్యాన ఈ కార్యక్రమం సాగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాదీ రాష్ట్ర కార్యవర్గం పూర్తిస్థాయి సమాచారంతో డైరీని ముందుకు తెచ్చిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే జర్నలిస్టుల సమస్యల విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌లను కలుస్తామన్నారు. కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఎన్.రామకృష్ణ, పిల్లా నగేష్ బాబు, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ కార్యదర్శి కెవి.శర్మ, జాయింట్ సెక్రటరీలు రవిశంకర్, రాజశేఖర్, బ్రాడ్‌కాస్ట్ అసోసియేషన్ కార్యదర్శి కె.మధన్, సభ్యులు శ్రీలత, రేణుక పట్నాయక్, సతీష్‌బాబు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు
ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్.,
(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమసంస్థ యొక్క అనుబంధ సంస్థ)
రి.నెం., ABC - CS/006/2015

H .O.: ABCCS Endowments Commissionerate Complex, Gollapudi, Vijayawada-521225, Ph: 0866-6650307
BO: ABC-CS, Flat No.F1 HSR Enclave,Opp Andhra Bank, Akkayyapalem, Visakhapatnam - 530016, Ph:0891 -2561655.

ఈ ప్రకటనలోని వారి తాలుకు దిగువ ఉదహరించిన స్థిరాస్థిని సొసైటీ నందు తనఖా పెట్టి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్థి తనఖా పై, సొసైటీ వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్న ఎడల ఈ ప్రకటన తేది నుండి 7 రోజులలోపుగా లిఖిత పూర్వకముగా అభ్యంతరములను రిజిస్టర్ పోస్ట్ విత్ ఎక్‌నాలెడ్జ్‌మెంట్ ద్వారా మా సొసైటీ కు తెలియపరచవలసినదిగా కోరుతున్నాము.

Sl.No.	Applicant Name & Present Residence Address	Description of the Property
1	Sri.SUSARLA. BHASKAR. GL.No : 91973 S/o.Late. Susarla Suryanarayana Murthy Cell: 9848670319 2.Sri.SUSARLA DURGA PRASAD. GL.No: 91974 S/o.Late.Susarla Suryanarayana Murthy Cell : 7013945833	The properityin an extent of 43.33Sq.Yards (west side part in 160 Sq.Yds), of house site along with RCC roofed ground & First floor residencial building therein, in Survey no.2/2 Part, Plot.No.LIG-II-51, Ward.No.4, Door no: 16-145/1, Asst no. 1086023897, Near Vepachetla Park, Pothinamallayyapalem Village, GVMC Limits, Visakhapatnam District – 530041 Value Rs. 21.14 Lakhs

Visakhapatnam
Dt. 11-02-2025

Branch Manager,
SRINIVASA RAO TATA 9281029463/9848141269

మధ్యాహ్న భోజనంపై..

వాడపాలెం హైస్కూల్ విద్యార్థుల నిరసన

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : మధ్యాహ్న భోజనం బాగుండటం లేదంటూ రుషికొండ వాడపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. వారం రోజులుగా తాము ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా భోజనం ఉండటం లేదని తెలిపారు. విద్యార్థులు కలెక్టరేట్ వద్ద నిరసనకు దిగారని తెలియడంతో డిప్యూటీ డిఇఒ ఎ.సోమేశ్వరరావు హుటాహుటిన అక్కడకు చేరుకొని విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆందోళన విరమించాలని, రుచికరమైన భోజనం పెట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీంతో విద్యార్థులు శాంతించారు.

విశాఖ కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థులు

4, 5 తేదీల్లో
కృత్రిమ చేతుల అందజేత శిబిరం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : చేతులు లేని నిరుపేదలకు ఉచితంగా ప్రోస్థటిక్ (కృత్రిమ) చేతులను అందించేందుకు మార్చి 4, 5 తేదీలలో విశాఖలో ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శిబిరం కో-ఆర్డినేటర్ సి.బాలసతీష్ ఆ వివరాలను మీడియాకు వెల్లడించారు. శారీరక వైకల్యంతో బాధపడే వారు సామాజిక జీవనానికి వెనుకబడకుండా సాధారణ జీవితాన్ని గడపేందుకు సహాయపడటమే తమ లక్ష్యమన్నారు. ఆధునిక సాంకేతికతతో రూపొందించిన ప్రోస్థటిక్ ఆర్మ్‌లు పూర్తిగా ఉచితంగా అందిస్తామన్నారు. అందుకు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. రోటరీ క్లబ్ విశాఖపట్నం సెంట్రల్ అధ్యక్షురాలు ఎస్.లావణ్య మాట్లాడుతూ ఈ శిబిరం ద్వారా అనేకమందికి కొత్త ఆశలు కలుగుతాయన్నారు.

ఎవరైనా తమ పరిచయాల్లో, బంధువుల్లో అవసరమైన వారు ఉంటే తప్పకుండా ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్ట్ చైర్మన్ అల్తాఫ్ బాబ్జాన్, కో-చైర్మన్ మనోహర్ నాగ్‌పాల్ మాట్లాడుతూ నగరంలోని గ్రీన్ పార్క్ హోటల్‌కు ఎదురుగా ఉన్న సింధీ పంచాయతీ హాల్, నౌరోజీ రోడ్‌లో ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్, ఇతర వివరాల కోసం 9652986007, 7795137999, 7093804498 నెంబర్లను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

IN THE HONOURABLE COURT OF THE VIITH ADDITIONAL DISTRICT JUDGE CUM MACT AT: VISAKHAPATNAM
M.V.OP. No. 345 / 2024

Between:
Gedda Chandra Sekhar ... Petitioner
And:
Gantla Rajesh and Others ...Respondents

NOTICE

To,
Respondent 2:
B.Tarun Kumar, S/o. Ashok Kumar aged not known to the Petitioner but Major, R/o. D.No. 43-7-32, Sri Ganesh Sai Karthikaya Apartment, Railway New Colony, Visakhapatnam.
(The owner of the car bearing No AP 31 ET 0484 as per RC)
Respondent 3: P.Lakshmi,
W/o. P.Sri Ramulu, aged not known but major, R/o. 6-159/5, Narayanapuram, Vepagunta, Pendurthi, Visakhapatnam.
(The owner of the car bearing No AP 31 ET 0484 as per Insurance Policy)

Please take notice that the above MOP 345/2024 posted to for your appearance on Dt. **28-2-2025 at about 10-30 A.M**. before the Honourable Court in person or through your advocate failing which the matter will becided under court of law.

B.SRINIVAS
D.S.R.RAJESWARI
GORLI RAJESH
Advocates, Sabbaravaram.

మహారాజశ్రీ విజయనగరం అదనపు సీనియరు సివిలు జడ్జివారి కోర్టులో
IA : 307/2021 OS : 31/2021

Between:
Karrothu Nirmala and others ......Plaintiffs/Petitioners
And :
Karrothu Venku Naidu and others ....Defendants/Respondents

Notice to D-7, R-7
Sidagam Jagannadha Rao, S/o late Satyanarayana, P.No.31, Sector-1, MVP Colony, Visakhapatnam.

పై నెంబరు కేసులో మీకు అనేకసార్లు పై కోర్టువారి నుండి నోటీసులు పంపినా మీరు తీసుకోనందున సదరు కేసు మీకు నోటీసు నిమిత్తం తే 4-3-2025దీకి వాయిదా వేసిరి. సదరు కేసులో మీకు ఆక్షేపణలున్న ఎడల **తే 4-3-2025దీన ఉదయం 10-30 గం॥లకు** పై కోర్టులో హాజరై మనవి చేసుకోవలెను. లేనిచో సదరు కేసు మీ పరోక్షమందు తీర్మానించబడును.

ఇట్లు
J.Bheemasena Rao
Advocate for Plaintiffs/Petitioners,
Vizianagaram,
Cell: 9441053628

IN THE HIGH COURT OF ANDHRA PRADESH AT AMARAVTHI
I.A. NO.1 OF 2024
IN
C.M.S.A.NO 7 OF 2016

బిట్వీన్ :
పేర్ని రాఘవయ్య ... పిటిషనర్/ అప్పీలు దారు
అండ్
R1. ప్రత్తిపాటి రంగమ్మ
R2. యార్లగడ్డ రాములు (Died)
R4. జాగర్లమూడి రామ సుబ్బులు (Died)
To
R11. గోరంట్ల రజిని, భర్త జి. వెంకటేశ్వరరావు, వయసు 38 సంవత్సరాలు, ఆమె భర్త కార్యాలయ చిరునామా, **C/o** వెంకటేశ్వరరావు, దివీస్ లేబరేటరీస్ లిమిటెడ్, అన్నవరం పోస్ట్, చిప్పాడ గ్రామం, భీమునిపట్నం మండలం, విశాఖపట్నం ఆంధ్ర ప్రదేశ్ ...ప్రతివాదులు / ప్రతివాదులు

పై నెంబర్ C.M.S అప్పీల్ నందు R-4 జాగర్లమూడి రామసుబ్బులు చనిపోయినందున మిమ్ములను వారి వారసులుగా అనగా రెస్పాండెంట్ No.11గా పై కేసులోచేర్చుటకు I.A.NO 1 OF 2024 దాఖలు చేయగా సదరు పిటిషన్ లో గౌరవ హైకోర్టు వారు మీకు నోటీసు ఆర్డర్ చేసి ఉన్నారు. కావున సదరు పిటిషన్ మీ హాజరు నిమిత్తం ది: 05-03-2025 న గౌరవ హైకోర్టు ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ లో వాయిదా అయి ఉన్నది. ఆరోజు ఉదయం గం 10:30 సమయం లకు మీరు ప్రత్యక్షంగా గాని, మీ లాయరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలను తెలియపరచవలెను. లేనియెడల మీ పరోక్షంగా తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
సుబ్బారావు కొర్రపాటి
న్యాయవాది,
హై కోర్ట్ ఆంధ్ర ప్రదేశ్, అమరావతి.
ఫోన్ నెం : 9848419679

IN THE HIGH COURT OF ANDHRA PRADESH AT AMARAVTHI
I.A. NO.1 OF 2024
IN
C.M.S.A.NO 6 OF 2016

బిట్వీన్ :
పేర్ని రాఘవయ్య ...పిటిషనర్/ అప్పీలు దారు
అండ్
R1. యార్లగడ్డ రాములు (Died)
R2. ప్రత్తిపాటి రంగమ్మ
R4. జాగర్లమూడి రామ సుబ్బులు (Died)
To
R11 గోరంట్ల రజిని, భర్త జి. వెంకటేశ్వరరావు. వయసు 38 సంవత్సరాలు, ఆమె భర్త కార్యాలయ చిరునామా, C/o వెంకటేశ్వరరావు, దివీస్ లేబరేటరీస్ లిమిటెడ్, అన్నవరం పోస్ట్, చిప్పాడ గ్రామం, భీమునిపట్నం మండలం , విశాఖపట్నం ఆంధ్ర ప్రదేశ్ ... ప్రతివాదులు / ప్రతివాదులు

పై నెంబర్ C.M.S అప్పీల్ నందు R-4 జాగర్లమూడి రామసుబ్బులు చనిపోయినందున మిమ్ములను వారి వారసులుగా అనగా రెస్పాండెంట్ NO.11గా పై కేసులోచేర్చుటకు I.A.NO 1 OF 2024 దాఖలు చేయగా సదరు పిటిషన్‌లో గౌరవ హైకోర్టు వారు మీకు నోటీసు ఆర్డర్ చేసి ఉన్నారు. కావున సదరు పిటిషన్ మీ హాజరు నిమిత్తం ది: 05-03-2025 న గౌరవ హైకోర్టు ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ లో వాయిదా అయి ఉన్నది. ఆరోజు ఉదయం గం. 10:30 సమయం లకు మీరు ప్రత్యక్షంగా గాని, మీ లాయరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలను తెలియపరచవలెను. లేనియెడల మీ పరోక్షంగా తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
సుబ్బారావు కొర్రపాటి
న్యాయవాది,
హై కోర్ట్ ఆంధ్ర ప్రదేశ్, అమరావతి.
ఫోన్ నెం : 9848419679

NOTICE
IN THE HON'BLE COURT OF PRINCIPAL SENIOR CIVI JUDGE AT SRIKAKULAM
I.A. 324/2024 in O.S. 40/2011

Between :-**1. Abbas Ali**
2. Khatiza Begum (Since Died) .....Petitioners/Plaintiffs
And :- **Senapathi Satyavathi @ Satti Raju and others** ....Respondents/Defendants
Mohammad Yusuff
Ameena Begam .....Respondents/Proposed Plaintiffs

Proposed Plaintiff No.3:
Mohammad Yusuff, S/o late Shaik Ibrahim, aged 41 years, cultivation and business, r/o D.No.49-3-5, Lalitha Nagar, Akkayyapalem, Visakhapatnam City, Po & Dist.
Proposed Plaintiff No.4:
Ameena Begam, W/o Aarif Iqbal, and D/o late Shaik Ibrahim, aged 39 years, household duties, rest-do-

Please take notice the above named plaintiff filed the above suit against the defendants and you being the legal heirs of deceased Khateeza Begam, the above plaintiff filed petition to add you both as proposed plaintiffs 3 and 4 in the above suit and the said petition and suit are posted to **20-02-2025 at 10.00 AM.,** by the above Hon'ble Court for your appearance in person or through pleader and represent your case whether you are willing to add yourself as proposed plaintiff or not, failing which, the matter will be heard and determined in your absence by treating you that you have got no interest in the subject matter of the suit to add yourself as plaintiffs.

// By order of the court //
CHAMALLA NARSIMHA MURTY
ADVOCATE, SRIKAKULAM,
MOBILE: 9440344929.

లక్ష్యం దిశగా ధాన్యం కొనుగోలు

• డివిజన్‌లో 5 వేల టన్నుల లక్ష్యం

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక వ్యవసాయ డివిజన్ పరిధిలో ధాన్యం కొనుగోలు జోరుగా సాగుతోంది. 14 శాతంలోపు తేమ ఉండాలని ప్రభుత్వ నిబంధన ఉంది. ఒక శాతం పొల్లు తొలగించి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. డివిజన్ పరిధిలో భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాలు ఉన్నాయి. ఆయా మండలాల్లో 5 వేల టన్నులు ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటి వరకు లక్ష్యానికి చేరువలో అంటే 4 వేల టన్నుల మేరకు ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఎకరాకు 25 క్వింటాళ్ల ధాన్యం దిగుబడులు వచ్చాయి. ఎకరాకు పెట్టుబడి రూ.30 వేలు అనుకుంటే, ప్రస్తుతం ప్రభుత్వ మద్దతు ధరను పోల్చి చూస్తే రూ.57,500 రైతుకు అందుతుంది. పెట్టుబడి పోను ఎకరాకు రైతుకు రూ.27,500 మిగులుతుందన్నమాట.

దాకమర్రి కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లు

అదనంగా 1100 టన్నులు కొనుగోలుకు ప్రయత్నం

డివిజన్ పరిధిలో అదనంగా 1100 టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రయత్నం చేస్తున్నాం. ఇందుకు ప్రభుత్వం నుంచి అనుమతి కోరనున్నాం. దాకమర్రిలో దాదాపు 50 ఎకరాల్లో ధాన్యం కొనుగోలు జరగలేదు. ఇందుకు కారణం గ్రామీణ విత్తన పథకం (సీడ్ విలేజ్ ప్రోగ్రాం) అమలులో భాగంగా ఈ గ్రామంలో 'ఈ పంట' నమోదు అయిన 50 ఎకరాల్లో వరి విత్తన తయారీ కోసం ప్రక్రియ ప్రారంభించాం. ఈ గ్రామంలో ఆలస్యంగా ఉడుపులు జరిగాయి. పంట కోత కూడా ఆలస్యంగా జరిగింది. అనుకోకుండా డిసెంబర్‌లో వర్షాలు కురిసాయి. దీంతో పంట తడిచింది. విత్తన తయారీ ప్రక్రియ నిలిచిపోయింది. అందుకనే ధాన్యం కొనుగోలుకు ఇక్కడ మాత్రమే ఆటంకంగా మారింది. ఎస్‌విపి (సీడ్ విలేజ్ ప్రోగ్రాం) అంటూ ఆన్‌లైన్‌లో ఇప్పటికే దాకమర్రి గ్రామం నమోదు కాబడింది. ప్రోగ్రాం అన్న పదం తొలగించి, సీడ్ విలేజ్‌గా పొందుపరిచి ధాన్యం కొనుగోలుకు ఉన్న సాంకేతికపరమైన ఆటంకాలు తొలగిపోయాయి. ఈనెల ఒకటి నుంచి ధాన్యం కొనుగోలు వేగవంతం చేశాం. సింగన బంద, నారాయణరాజుపేట, లక్ష్మీ పురం, మజ్జిపేట, మజ్జివలస గ్రామాల రైతులు దాకమర్రి కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తీసుకువస్తున్నారు. మరో 4 రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తికానుంది.

- బొడ్డేపల్లి విజయప్రసాద్,అసిస్టెంట్ డైరెక్టర్ వ్యవసాయశాఖ, భీమిలి డివిజన్.

ప్రభుత్వం మద్దతు ధర 'ఎ' రకం క్వింటాలు (సన్న రకం) రూ.2,320, సాధారణ రకం 'బి' గ్రేడ్ ధాన్యం క్వింటాలు ధర రూ.2,300గా నిర్ణయించింది. భీమిలి డివిజన్ పరిధిలో 'బి' గ్రేడ్ ధాన్యం కొనుగోలు చేశారు.

భీమిలి మండలంలో తాటితూరు, దాకమర్రి, ఆనందపురం మండలంలో బోని, పద్మనాభం మండలం లో అనంతవరం, మద్ది, పొట్నూరు, కృష్ణాపురం రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేశారు. వాటి పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగులు, సిబ్బంది సహకారం తీసుకుని ధాన్యం కొనుగోలు చేశారు. రైతుల అభిప్రాయం మేరకు సమీపంలో ఉన్న మిల్లులకు ధాన్యాన్ని తరలించారు. పౌర సరఫరాలు, వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో ఈ ప్రక్రియ జరుగుతోంది.

టిడ్కో గృహ సముదాయంలో కనీస సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి -గాజువాక : టిడ్కో గృహ సముదాయంలో కనీస మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ గాజువాక సమితి డిమాండ్ చేసింది. సోమవారం గాజువాక జోన్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో టిడ్కో గృహాల యజమానులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. జోనల్ కమిషనర్ శేషాద్రికి వినతిపత్రం అందజేశారు

ఈ సందర్భంగా సిపిఐ గాజువాక నియోజకవర్గ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ టిడ్కో గృహప్ర పవేశాలు జరిగి ఏడాది గడిచినా అక్కడ ఉండలేని స్థితిలో బయట ఇళ్లల్లో అద్దెకు ఉంటూ, మరోవైపు టిడ్కో ఇళ్ల రుణాలకు ఇఎంఐలు కట్టలేక ఇక్కట్లు పడుతున్నారన్నారు. తక్షణమే అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టకుంటే రిలేదీక్షలు చేపడతామని హెచ్చరించారు. నిరసనలో సిపిఐ నాయకులు జి.ఆనంద్, కె. అచ్యుతరావు, పెదపూడి దుర్గారావు, అప్పారి విష్ణుమూర్తి, టిడ్కో నివాసితుల సంఘం నాయకులు అప్పలరాజు, మహిళా సమాఖ్య నేతలు కె.వనజాక్షి, పి.పద్మ పాల్గొన్నారు.

ఇళ్ల హామీని అమలు చేయాలి

ప్రజాశక్తి -మధురవాడ : కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పట్టణాలలో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇంటిస్థలాలిచ్చి, రూ.4లక్షలతో ఉచితంగా ఇళ్లను నిర్మించి ఇస్తామనడం శుభ పరిణామమనిదీన్ని ఆచరణలో అమలు చేసి చూపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు కోరారు.సోమవారం జివిఎంసి మధురవాడ జోన్ మారికవలస రాజీవ్ గృహకల్ప సముదాయంలో సిపిఐ ఆధ్వర్యంలో పేదలకు వ్యక్తిగత ఇళ్ల స్థలాలకు దరఖాస్తులు నింపే కార్యక్రమం చేపట్టారు. ఈనెల 16న జిల్లాలో అన్నిప్రాంతాల్లో పేదల నుంచి వ్యక్తిగత గృహ దరఖాస్తులను పూరించి, వాటిని 17న తహశీల్దార్ కార్యాలయాల్లో సిపిఐ ఆధ్వర్యాన అందజేస్తామన్నారు. 11న మారికవలస రాజీవ్‌గృహకల్ప కాలనీలో ఇళ్ల దరఖాస్తులను పూరించే కార్యక్రమం చేపడామన్నారు. మధురవాడ ఏరియా కార్యదర్శి వాండ్రాసి సత్యనారాయణ, బి కేశవయ్య, ఎంఎస్ పాత్రుడు, అప్పలరాజు పాల్గొన్నారు.

సమతానగర్‌లో నాట్యకళా అకాడమీ

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి 72వ వార్డు సమతానగర్ కమ్యూనిటీ హాల్‌లో గురువులు లోక్య వర్షిణి ఆధ్వర్యంలో జగదీశ్వరి నాట్యకళా అకాడమీని 76వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శ్రీధర్, హేమంత్, మన్మథరావు, లక్ష్మణరావు, ధర్మారెడ్డి, రాంబాబు, సత్యంబాబు, నాయుడు, సత్య నారాయణ, ఉగ్రం, బొడ్డు సత్యారావు పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యానికి శిక్షణ దోహదం

ప్రజాశక్తి - ఆరిలోవ : కైలాసగిరి పోలీసు కవాతు మైదానంలో సాయుధ బలగాల వార్షిక సమీకరణను అనకాపల్లి జిల్లా అదనపు ఎస్పి ఎం.దేవప్రసాద్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాయుధ బలగాలు శరీరకంగా, మానసికంగా ధృఢంగా ఉండి అత్యవసర పరిస్థితుల్లో సమర్ధంగా వ్యవహరించేందుకు రీఫ్రెష్ ట్రైనింగ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు వ్యక్తిగత జీవితం, కుటుంబ సంక్షేమం, పిల్లల విద్యాభివృద్ధిపై కూడా పోలీసులు దృష్టి సారించాలని సూచించారు.

ఎఆర్ డిఎస్‌పి పి.నాగేశ్వరరావు మాట్లాడుతూ పోలీసు సిబ్బంది వృత్తి నైపుణ్యాలు, మెళకువలను మెరుగుపరిచేందుకు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు సర్వీస్ రూల్స్‌పై అవగాహనకు మొబలైజేషన్ శిక్షణ దోహద పడుతుందన్నారు. ముందుగా ఎఆర్ సిబ్బంది కవాతు అలరించింది. కార్యక్రమంలో రిజర్వుడ్ సిఐలు రామకృష్ణారావు, అరవింద్ కిషోర్, సంజీవరావు, ఆర్ఎస్ఐ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-పెందుర్తి : కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అనకాపల్లి జిల్లా అసంఘటిత కార్మికుల, ఉద్యోగుల కాంగ్రెస్ అధ్యక్షులు విన్నకోట రాము అన్నారు. పార్టీ అధిష్టానం తనను కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా నియమించడంపై హర్షం వ్యక్తం చేస్తూ, ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఎపిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి, అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ కైపు వెంకట కృష్ణారెడ్డి, డిసిసి అధ్యక్షులు మీసాల సుబ్బన్నలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎఐటియుసిలో పనిచేసిన అనుభవంతో ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారంతోపాటు కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

క్రీడా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి -భీమునిపట్నం :స్థానిక పండిట్ నెహ్రూ జివిఎంసి ఉన్నతపాఠశాలకు చెందిన 131 మంది విద్యార్థులకు నాంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం క్రీడా సామగ్రితో పాటు నోట్ పుస్తకాలు, శానిటరీ నాప్కిన్స్, పెన్సి ళ్లు అందజేశారు. పాఠశాల హెచ్ఎం తిరుమల శ్రీదేవి, ఫౌండేషన్ సభ్యులు లీల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాటితూరులో...భీమిలి మండలం తాటితూరు జెడ్పి హైస్కూల్ విద్యార్థులు 90 మందికి నాందీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం డి శ్రీనివాసరావు, ఫౌండేషన్ సభ్యులు రేణుక, పాఠశాల ఉపాధ్యాయ కమిటీ కార్యదర్శి టిఎస్‌వి ప్రసాదరావు, ఉపాధ్యాయులు ప్రభావతి పాల్గొన్నారు

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి -పద్మనాభం: మండలంలోని కృష్ణాపురం కన్యకా పరమేశ్వరి ఆలయంలో 8వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయం నుంచి పద్మనాభం ప్రధాన రోడ్‌లో అమ్మవారిని పల్లకిలో ఊరేగించారు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు.

గుండెపోటు వస్తే ఆందోళన వద్దు

ప్రజాశక్తి- భీమునిపట్నం: గుండె పోటు వచ్చినట్లయితే ఆందోళన వద్దని స్థానిక సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎం.ఫణికుమార్ అన్నారు. సోమవారం స్థానిక సిహెచ్‌సిలో స్టెమి గుండెకు భరోసా పేరుతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఫణికుమార్ మాట్లాడుతూ, ఛాతిలో నొప్పి, ఎడమ భుజం లాగడం, ఆకస్మిక ఆయాసం, గుండె దడ, స్పృహ కోల్పోవడం గుండె పోటు లక్షణాలు అని వివరించారు.ఈ లక్షణాలు కనబడిన వెంటనే 108కు ఫోన్ చేయాలని, సంబంధిత సిబ్బంది దగ్గర్లో వున్న సామాజిక ఆరోగ్య కేంద్రం, ఏరియా, జిల్లా ఆసుపత్రికి తీసుకు వెళ్తారని అన్నారు.ప్రాథమిక పరీక్షలు నిర్వహించి మొదటి గంటలోనే రూ 45వేలు విలువైన టెనెక్టేప్లెస్ ఇంజక్షన్‌ను ఉచితంగా అందించి ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. అన్ని సర్వ జన ఆసుపత్రుల్లో ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా, గుర్తింపు పొందిన ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఆంజియో ప్లాస్టీ, బైపాస్ సర్జరీ చికిత్స లు అందుబాటులో ఉన్నాయని వివరించారు.గుండె పోటు లక్షణాలు కనిపించిన గంట లోపే వెంటనే స్పందిస్తే ప్రాణాలను కాపాడుకోగలమని స్పష్టం చేశారు

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి -ఆనందపురం : బ్యాంకు రుణాలను డ్వాక్రా మహిళలకు సద్వినియోగం చేసుకుని ఆర్థికస్వావలంభన సాధించాలని డిఆర్‌డిఎ ప్రాజెక్టుడైరెక్టర్ బి.లక్ష్మీపతి అన్నారు. సోమవారం మండలం బంటుపల్లి పంచాయతీ కార్యాలయంలో గ్రామసంఘం సమావేశంలో మాట్లాడుతూ, సంఘ సభ్యులు తీసుకున్న రుణాలను సొంత అవసరాలకు వినియోగించకుండా, స్వయంఉపాధికి వినియోగించాలని సూచించారు. అర్హత ఉన్న మహిళలంతా పిఎం సూర్యఘర్‌యోజన పథకాన్ని వినియోగించు కోవాలన్నారు.. కార్యక్రమంలో ఎపిఎం ఆదినారాయణ, ఐబి ఎపిఎం ప్రభాకర్, సిసి జానకి, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ప్రమాదం

- కాంట్రాక్ట్ కార్మికునికి తీవ్ర గాయాలు

గాయపడిన శ్రీనివాసరావు

ప్రజాశక్తి -ఉక్కునగరం : విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ జరిగిన అగ్ని ప్రమాదంలో కాంట్రాక్టు కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. సిఒ సిపిపి పోస్బెల్ కంపెనీ బ్యాటరీ-2లో పనిచేస్తుండగా నాగ శ్రీనివాసరావు అనే కాంట్రాక్టు కార్మికుడు ఛార్జింగ్ లీడ్‌పై కాలు మోపడంతో లీడ్ ఒవేన్ నుంచి భారీగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో కార్మికుడికి శరీరం పూర్తిగా కాలిపోయింది. అయితే ఈ ప్రమాదానికి స్టీల్‌ప్లాంట్ యాజమాన్యమే కారణమని కార్మికులు ఆరోపిస్తున్నారు. బ్యాటరీలోని యచరింగ్ (ఎక్స్పాండ్) మెయింటనెన్స్ లేకపోవడం వల్లనే కార్మికులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. . స్థానికులు గుర్తించి బాధితుడిని ఆసుపత్రికి తరలించారు.. స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి నమ్మి రమణ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌లో ఇప్పుడున్న పరిస్థితుల్లో కార్మికులకు ఎటువంటి ప్రమాదం జరిగినా, వారికి న్యాయం జరిగే వరకు ఐక్యంగా పోరాడుదామన్నారు.

రోడ్డు ప్రమాదంలో బైకిస్టు మృతి

ప్రజాశక్తి- నర్సీపట్నంటౌన్: మున్సిపాలిటీలో సుబ్బరాయుడుపాలెం వద్ద స్కూటీపై వెళ్తూ పొగ మంచు కారణంగా చెట్టును బలంగా ఢీ కొని వంటాకుల గంగాధర్ ఆదివారం రాత్రి మృతి చెందాడని టౌన్ సీఐ గోవిందరావు తెలిపారు. మాకవరపాలెం మండలం చంద్రయ్యపాలేనికి చెందిన గంగాధర్ ఆదివారం రాత్రి స్కూటీ పై చెట్టుపల్లి పండగకు వెళ్లి ఇంటికి తిరిగి వస్తున్నాడు. పొగ మంచులో సుబ్బారాయుడుపాలెం వచ్చేసరికి అదుపుతప్పి చెట్టును గుద్ది చనిపోయినట్లు తెలియజేశారు. నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ కు మృతదేహాన్ని తరలించారన్నారు.

కోడిపందేల శిబిరంపై దాడి

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని సిహెచ్ లక్ష్మీపురంలో సోమవారం సాయంత్రం కోడిపందాల శిబిరంపై దాడి చేసినట్లు ఎస్ఐ సన్నిబాబు తెలిపారు. ఈ దాడుల్లో ముగ్గురు పందెం రాయుళ్లు పై కేసు నమోదు చేసి, వారి వద్ద నుండి రెండు కోడి పుంజులు, రూ.1250 నగదు స్వాధీనం చేసుకున్నారు.

గుండెపోటుతో జూ కారు డ్రైవర్ మృతి

ప్రజాశక్తి - ఆరిలోవ : గుండె పోటుతో ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాల క్యూరేటర్ కారు డ్రైవర్ ఉప్పులూరి రవి(48) ఆదివారం సాయంత్రం మృతి చెందారు. విధి నిర్వహణలో భాగంగా క్యూరేటర్ మంగమ్మను ఆదివారం సాయంత్రం తన ఇంటి వద్ద దించి, అక్కడే కుప్పకూలి పోయాడు. వెంటనే స్పందించిన క్యూరేటర్ మంగమ్మ, తన భర్త కలిసి సిపిఆర్ చేసి వెంటనే దగ్గరలో ఉన్న గీతం ఆసుపత్రికి తరలించారు. అయినప్పటికీ గుండె పోటుతో మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. 2010లో జూ పార్కులో అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన విధుల్లో చేరిన రవి కారు డ్రైవర్‌గా కొనసాగుతున్నారు. రవికి భార్య, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు.

మాన్సాస్ స్థలంలో ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి -ఆనందపురం: మండలంలోని బోని గ్రామంలో మాన్సస్ సంస్థకు చెందిన స్థలంలో స్థానిక నాయకులు అక్రమంగా నిర్మించిన ఆరు దుకాణాలను సోమవారం వేకువజామున అధికారులు తొలగించారు. ఆక్రమణలపై మాన్సాస్ సంస్థ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌కు ఫిర్యాదు చేయగా, కలెక్టర్ ఆదేశాలతో తహశీల్దార్ శ్యాంప్రసాద్, సిఐ సిహెచ్.వాసునాయుడు ఆధ్వర్యంలో వేకువజామును మూడుగంటలకే ఆక్రమిత స్థలంలోని దుకాణాలను జెసిబితో కూల్చేశారు. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. మళ్లీ దురాక్రమణలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

గెడ్డ ఆక్రమణల స్వాధీనం

గంభీరం పంచాయితీ బిసికాలనీలో సర్వేనెంబరు 173లో అంగన్వాడీ కేంద్రం సమీపంలో గెడ్డను ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాలను సోమవారం రెవెన్యూ అధికారులు తొలగించారు. గెడ్డను చదునుచేసి చేపడుతున్న అక్రమ నిర్మానాలపై ప్రజాశక్తిలో వెలువడిన కథనానికి తహశీల్దార్ శ్యాంప్రసాద్ ఆదేశాలతో ఎంఆర్ఐ రీటా, విఆర్ఒ రంభ సంఘటన స్థలానికి చేరుకొని నిర్మాణాలను తొలగించారు.

అనధికార నిర్మాణాల జోరు!

- చోద్యం చూస్తున్న మూడో జోన్ టౌన్ ప్లానింగ్ అధికారులు
- ముడుపులు అందడమే కారణమని విమర్శలు

చైతన్యనగర్, 14వ వార్డులో అనధికారికంగా అదనపు అంతస్తుల నిర్మాణం

ప్రజాశక్తి- సీతమ్మధార : జివిఎంసి మూడవ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ముడుపుల అందడంతో వీటిని పర్యవేక్షించి, నియంత్రించాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్లక్ష్యధోరణి ప్రదర్శించడంతో అక్రమ నిర్మాణాలకు అడ్డూఅదుపూ లేకుండా ఉందనే విమర్శలు ఉన్నాయి. మూడవ జోన్ చైతన్యనగర్‌లో సుమారు 250 గజాల స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టిన వ్యక్తి, ఎటువంటి అనుమతుల్లేకుండానే అదనపు అంతస్తు దర్జాగా నిర్మిస్తున్నాడని జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలిసినా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిం చడం వెనుక అంతర్యమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

27వ వార్డులో ఆంటీ మెస్ వెనక గెడ్డ స్థలం ఆక్రమించి, ఎటువంటి అనుమతులు లేకుండానే అక్రమ నిర్మాణం చేపడుతున్నాడని ఇప్పటికే టౌన్ ప్లానింగ్ విభాగానికి ఫిర్యాదులు అందినా ఎటువంటి చర్యల్లేవనే ఆరోపణలూ ఉన్నాయి. జివిఎంసి 25వ వార్డులో ఐదు అడుగుల రోడ్డు ఉన్న ప్రాంతంలో 40 అడుగులున్నట్లు టౌన్ ప్లానింగ్ అధికారులకు బురిడీ కొట్టించి నిర్మాణం చేపడుతున్నాడన్న విషయం తెలిసినా టౌన్ ప్లానింగ్ అధికారులు అటువైపు కనీసం కన్నెత్తి చూడకపోవడాన్ని పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

27వవార్డు గెడ్డ స్థలంలో, 25వ వార్డు ఇరుకు ప్రాంతంలో నిర్మాణాలు

సీతమ్మధార 14వ వార్డు బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లో బ్యాంకు ఆఫ్ ఇండియా ఎదురుగా ఎటువంటి అనుమతుల్లేకుండా అనధికార నిర్మాణాలు చేపడుతున్నారనే విమర్శలున్నాయి. అలాగే జివిఎంసి 25వ వార్డులో మాజీ కార్పొరేటర్ రవిరాజ్ ఇంటి ఎదురుగా అనుమతుల్లేకుండా అదనపు అంతస్తు నిర్మాణం చేపడుతున్నా పట్టించుకున్న దిక్కులేదు. భారీగా ముడుపులు అందుకోవడం వల్లే యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు మిన్నకుంటున్నారనే ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా అక్రమ నిర్మాణాలపై జివిఎంసి టౌన్‌ప్లానింగ్‌తోపాటు విజిలెన్స్ అధికారులు దృష్టిసారించి నియంత్రించాలని స్థానికులు కోరుతున్నారు. ఎన్ని ఫిర్యాదులు వచ్చినా ఎసిపి మధుసూధన్‌బాబు పట్టించుకోవడం లేదనే ఆరోపణలూ ఉన్నాయి.

టిపిఒ వివరణ

దీనిపై జివిఎంసి మూడవజోన్ టౌన్ ప్లానింగ్ అధికారి నారాయణ వివరణ కోరగా, అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిని ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

రమణికుమారిని కలిసిన వైసిపి నేతలు

పేడాడ రమణికుమారితో వైసిపి నేతలు

ప్రజాశక్తి- గాజువాక: వైసిపి మహిళ జిల్లా అధ్యక్షురాలు పేడాడ రమణకుమారిని సోమవారం జివిఎంసి 87వ వార్డు వైసిపి నేతుల మర్యాదపూర్వకంగా కలిసారు. పార్టీ జిల్లా కార్యదర్శి ప్రగడ వేణుబాబు, వార్డు ప్రధాన కార్యదర్శి ముద్దపు దామోదర్, బిసిసెల్ జిల్లాకార్యదర్శి దుగ్గపు దానప్పలు, సీనియర్ నాయకులు ప్రగడ శ్రీనివాస్, మార్పు శేషు, సబ్బవరపు ఈశ్వరరావు, గుంట్ల శ్రీను, ప్రగడ శంకరరావు, కెవి నారాయణ, పూడి శ్రీను తదితరులు రమణికుమారిని కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువాతో సత్కరించారు.

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో ఆనంద్ క్లబ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- మధురవాడ : రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో మధురవాడ ఆనంద్ క్లబ్ విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరచి ఆరు స్వర్ణం, నాలుగేసి రజత, కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు.కాకినాడ జెఎన్‌టియు.కె. ఇండోర్ స్టేడియంలో జరిగిన ఒకటవ ఎన్‌టిఆర్. మెమోరియల్ రాష్ట్ర తైక్వాండో పోటీలలో జూనియర్ కేటగిరి బాలికలు అండర్ 49 కిలోల విభాగంలో చంద్రంపాలెం హైస్కూల్ అలజంగి పవిత్ర, అల్లు భాగ్యశ్రీ, 55కేజీల విభాగంలో ఎండమూరి రక్షణ, సీనియర్ మహిళా డివిజన్ 53 కేజిల విభాగంలో పి భార్గవి, కేడెట్ 49కేజిల బాలుర విభాగంలో ఆకుల వివేక్ అభిసాయి, బాలుర విభాగంలో పి వెంకటేష్ బంగారు పతకాలు సాధించారు. బాలికలు 44కేజీల విభాగంలో లాలమ్ సాత్విక, 45కేజిల విభాగంలో మల్ల మాల్విక, 55కేజీల విభాగంలో జి. స్వాతిని, మెన్స్ సీనియర్ కేటగిరి 54 కేజీల విభాగంలో కృష్ణ కాలేజ్ పి.దుర్గాప్రసాద్ రజత పతకాలను సాధించారు.

45 కేజిల జూనియర్ బాలుర విభాగంలో ఎస్.కె అరీఫ్, 49కేజిల విభాగంలో అభ్య రాయ్, 47 కేజీల విభాగంలో వేచలపు లిఖిత, 38కేజిల విభాగంలో విజయం స్కూల్ దీపాలి పాట్లే, 35కేజీల విభాగంలో బెవర హాసిని, 38 కేజీల విభాగంలో విజయం స్కూల్ ఇరగట్టపు గౌష్మి కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. విజేతలకు తైక్వాండో గ్రాండ్‌మాస్టర్ కెవి బాబురావు మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. వీరిని ఎపి ఆమెచ్యూర్ తైక్వాండో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు , కోచ్ బి.ఆనంద్ అభినందించారు. తైక్వాండో కోచ్ ఎ.పవన్ కుమార్, బి హేమంత్ ,శ్రీనాథ్ టీం మేనేజర్లు వేదవతి , సీత పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

పనులను పరిశీలిస్తున్న విఎంఆర్‌డిఎ కమిషనర్ విశ్వనాథన్

ప్రజాశక్తి-పెందుర్తి విఎంఆర్‌డిఎ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కమిషనర్ కెఎస్.విశ్వనాథన్ సూచించారు. సోమవారం:క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా వేపగుంట దారి చీమలాపల్లిలో సంస్థ నిర్మిస్తున్న కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం, విద్యుదీకరణ, శీతలీకరణ పనులను పరిశీలించారు.కన్వెన్షన్ సెంటర్ అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్, అధికారులను ఆదేశించారు. చిన్నముషిడివాడలో నూతనంగా అభివృద్ధి చేస్తున్న లేఅవుట్‌ను సందర్శించి జంగిల్ క్లియరెన్స్ పనులు, రహదారుల నిర్మాణం పనులను నెలాఖరుకు పూర్తి చేయాలని ఆదేశించారు. అభివృద్ధి, నిర్మాణపనుల నాణ్యతలో రాజీ పడొద్దని హెచ్చరించారు. పర్యటనలో ప్రధానఇంజనీర్ భవానీ శంకర్, పర్యవేక్షక ఇంజినీర్ బలరామ, ఎల్ఎఒ వేణుగోపాల్, కార్యనిర్వహక ఇంజినీర్లు రామరాజు, సుధీర్, జెసిపి సింగ్, ప్లానింగ్ ఆఫీసర్లు అరుణవల్లి, చామంతి పాల్గొన్నారు.

అపోలో వైద్యుడు అబ్దుల్ ఖాన్‌కు ఎక్సలెన్స్ అవార్డు



అవార్డును అందుకుంటున్న డాక్టర్ అబ్దుల్ డి ఖాన్

ప్రజాశక్తి - ఆరిలోవ : సీనియర్ ఆర్థో పెడిక్ కన్సల్టెంట్, ప్రొఫెసర్ అండ్ హెచ్ఒడి అపోలో వైద్యులు డాక్టర్ అబ్దుల్ డీ ఖాన్‌కు సిల్వర్ జూబ్లీ ఎక్సలెన్స్ అవార్డు వరించింది. విశాఖ నగరంలో ఇటీవల నిర్వహించిన ఆర్థోపెడిక్ సర్జన్స్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(ఒస్సప్) వార్షిక సదస్సులో ఈ అవార్డును. కోయంబత్తూర గంగా ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ రాజశేఖర్ నుంచి అందుకున్నారు. ఈ ఏడాది సదస్సులో ఉత్తమ ఒరిజనల్ రీసెర్చ్ పేపర్‌ను సమర్పించినందుకు ఈ అవార్డు లభించింది. డాక్టర్ అబ్దుల్ ఖాన్ ఆంధ్రా మెడికల్ కాలేజీ నుంచి ఎంబిబిఎస్ పూర్తి చేసారు. అనంతరం యు.కెలో గల లివర్ పూల్‌లో ఉన్నత ఆర్థో పెడిక్ శిక్షణ , మరిన్ని డిగ్రీలు పొందారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ జాతీయ, అంతర్జాతీయ సమావేశాలలో 80కి పైగా మౌఖిక, ఇ-పోస్టర్ ప్రదర్శనలను ఇచ్చారు.

ఘనంగా మురళీ మాధవ విద్యాలయ వార్షికోత్సవం

వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తున్న సీతారాం, మురళీధర్

ప్రజాశక్తి -మాధవధార : చిన్ననాటి నుంచే ప్రణాళికాబద్ధంగా చదువుకుని, దేశానికి దిశానిర్దేశకులు కావాలని బాలల హక్కుల కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. సోమవారంమాధవధారంలోని మురళీ మాధవ విద్యాలయం 16వ వార్షికోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యాలయం కరస్పాండెంట్ సనపల మురళీధర్, ప్రిన్సిపల్ సనపల సత్యవతి మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్పించడంతోపాటు, ఇతర అంశాలపైనా అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో 50వ వార్డు కార్పొరేటర్ వావిళ్ళపల్లి ప్రసాద్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సనపల వరప్రసాద్, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.రామకృష్ణ, మానవ హక్కుల సంఘం సిఇఒ టి రామచంద్ర నాయుడు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్కూల్ అధ్యాపకులు, స్థానికులు పాల్గొన్నారు.

విఎల్‌ఎస్‌ఐ సిస్టమ్ డిజైన్‌పై గీతంలో ఎఫ్‌డిపి

శిక్షణలో పాల్గొన్న అధ్యాపకులు

ప్రజాశక్తి -మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇఇసిఇ విభాగం ఆధ్వర్యంలో 'విఎల్‌ఎస్‌ఐ సిస్టమ్ డిజైన్ యూజింగ్ ఓపెన్ సోర్సు టూల్స్' అనే అంశంపై రెండు వారాల పాటు నిర్వహించనున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డిపి)ను ఐఐటి గౌహతి ప్రొఫెసర్ గౌరవ త్రివేది సోమవారం ప్రారంభించారు. కేంద్రఎలక్ట్రానిక్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ సహకారంతో ఐఐటి గౌహితి, జబల్‌పూర్, రూర్కెలా ఐఐటిలు, పాట్నా ఎన్ఐటితో కలసి గీతం వర్సిటీ ఈ కార్యక్రమాన్ని నిర్వహిసోందని ఇఇసిఇ విభాగాధిపతి ప్రొఫెసర్ పి.భరణీ చంద్రకుమార్ తెలిపారు. ప్రారంభ కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ, నూతన అంశాలపై అధ్యాపకులు అవగాహన పెంచుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమం కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్. ఆర్.ఫణికుమార్, డాక్టర్ చుక్కా రాజశేఖర్, ల్యాబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఐ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు ఇపిఎఫ్ పెన్షనర్ల ధర్నా

ప్రజాశక్తి -ములగాడ : సమస్యల పరిష్కారానికి ఈనెల 11న జివిఎంసి గాంధీవిగ్రహం వద్ద ఇపిఎఫ్ పెన్షనర్లు చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని సిహెచ్ తమ్మారావు కోరారు. సోమవారం మల్కాపురం సిఐటియు కార్యాలయంలో పారిశ్రామిక ప్రాంత పెన్షనర్ల ప్రాంతీయ సమావేశంలో పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే హుస్సేన్, కె.నూకరాజు, ఎం.సూర్యారావు మాట్లాడుతూ, స్టీల్ ప్లాంట్ పెన్షనర్లకు హయ్యర్ పెన్షన్ అమలు చేయడం సంతోషకరమన్నారు. మిగతా ప్రభుత్వరంగ సంస్థల పెన్షనర్లకు కుంటిసాకులు చెప్పకుండా హయ్యర్ పెన్షన్ అమలు చేయాలని కోరారు. పిప్‌యార్డు, కోరమండల్, హెచ్‌పిసిఎల్ వంటి సంస్థల ఉద్యోగులకు హయ్యర్ పెన్షన్ వచ్చే అవకాశం లేదని పిఎఫ్ కమిషనర్ చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం చేసామన్నారు. కేంద్రబడ్జెట్‌లో పెన్షన్ పెంపుపై ఎటువంటి ప్రకటన లేకపోవడం బాధాకరమని,పెన్షనర్లు నిరుత్సాహ పడకుండా, పోరాట కార్యక్రమాలకు సహకరించాలన్నారు.

పంటల నమోదుపై పర్యవేక్షణ అవసరం

పంటల నమోదును పరిశీలిస్తున్న జెసి మయూర్ అశోక్

ప్రజాశక్తి -పద్మనాభం: ఏ సీజన్‌లోనైనా పంటల నమోదులో మండలస్థాయి అధికారుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ఆదేశించారు. సోమవారం మండలంలోని అనంతవరం, గంధవరం గ్రామాల్లో ఆకస్మికంగా సందర్శించి, పంటల నమోదును పరిశీలించారు. అనంతవరంలో రాగి, గంధవరంలో మినప పంట నమోదును పరిశీలించి, రైతులతో మాట్లాడారు. గ్రామస్థాయిలో అన్ని పంటల నమోదును విఎఎలు పకడ్బందీగా చేపట్టాలని, దీనిపై మండలస్థాయి అధికారుల సూపర్‌చెక్ ఉండాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి కె. అప్పలస్వామి, ఆర్‌డిఒ సంగీత్ మాధవ్, తహశీల్దార్ కె.ఆనందరావు, ఎఇ బివి.చలం ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుల అర్జీలకు పరిష్కారమేదీ ?

- జిరాయితీ భూములను 22ఎ నుండి తొలగించి న్యాయం చేయాలి
- గొలగాం బాధితుల వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి

టిడిపి కూటమి ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో ఇచ్చిన అర్జీలు పరిష్కారం కాలేదని అనకాపల్లి మండలం గొలగాం పంచాయతీకి చెందిన బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు డి.రమణ మాట్లాడుతూ గొలగాం సర్వేనెంబర్ 137/3లో సమృద్ధి వెంచర్ ద్వారా 2012లో 104 మంది ప్లాట్లు కొనుగోలు చేయగా, వీటిని సబ్బవరం రిజిస్ట్రేషన్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ చేశారని తెలిపారు. వీటికి అప్పటి ఉమ్మడి విశాఖ జిల్లా కలెక్టర్ ఈ సర్వే నెంబర్‌పై ఎన్వోసీ కూడా ఇచ్చి ఉన్నారని చెప్పారు. అయితే 2018లో ఈ సర్వే నెంబరులో భూమిని 22ఎలో పెట్టి, బాధితులు అమ్ముడానికి, కొనడానికి కుదరదని అధికారులు జీవో జారీ చేశారు. అప్పటి నుండి విశాఖ జిల్లా కలెక్టర్, తరువాత అనకాపల్లి జిల్లా కలెక్టర్ దగ్గరికి, తహశీల్దారు దగ్గరికి కాళ్ళు అరిగినట్లు తిరుగుతున్నా సమస్య పరిష్కారం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నిషేధిత జాబితా భూములన్నీ తొలగిస్తామని చెప్పి రెవెన్యూ సదస్సులు నిర్వహించగా, 2024 డిసెంబర్ 19న గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో బాధితులందరూ అర్జీలు పెట్టుకున్నారని తెలిపారు. కాని వాటికి ఇప్పటివరకు అతీగతీ లేదని, కనీసం సెల్‌కు మెసేజ్ కూడా రాలేదని వాపోయారు. తమ అర్జీలపై వీఆర్వోని అడిగితే సర్వేయర్‌ను అడగాలని, సర్వేయర్లను అడిగితే విఆర్వోను అడగాలని చెబుతూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం తమ సమస్య పరిష్కారం చేస్తుందని ఎన్నో ఆశలు పెట్టుకుంటే తమ ఆశలను నిరాశ కలిగిస్తున్నారని ఆవేదం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్లనే తమ సమస్య పరిష్కారం అవడం లేదని ఆరోపించారు. తమది జరాయితి భూమి అని స్వయంగా కలెక్టరే ఆర్డిఐ ద్వారా తాము పెట్టుకున్న అర్జీకి సమాధానం చెప్పారని, జిరాయితీ భూమిని ఎందుకు 22ఏ నుండి తొలగించడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులు కావాలనే కాలయాపన చేస్తూ తమను ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని, లేనిపక్షంలో 104 మంది కుటుంబాలతో ఇక్కడే టెంట్ వేసుకుని నిరాహార దీక్షలు ప్రారంభిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బాధితులు టీవీఎస్ అప్పారావు, సూర్యారావు, మంగ వేణి, అప్పలరాజు, నర్సింగరాజు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద వినతిపత్రం చూపుతున్న బాధిత రైతులు

విద్యార్థినులకు స్పోర్ట్స్ కిట్లు అందిస్తున్న డిఇఒ అప్పారావునాయుడు

బాలికలు ఆటల్లోనూ రాణించాలి : డిఇఒ

ప్రజాశక్తి-అనకాపల్లి : బాలికలు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు సూచించారు. అనకాపల్లి మండలం తుమ్మపాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం అమలు, పదవ తరగతి విద్యార్థులకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు, టాయిలెట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం నాంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న విరిసిన మొగ్గ ప్రాజెక్టును పరిశీలించి ప్రాజెక్టు ద్వారా అందజేసిన క్రీడ పరికరాలను, నోట్ బుక్స్‌ను అందజేశారు. పదవ తరగతిలో వంద శాతం ఫలితాలు సాధించాలని అధ్యాపక సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్.శంకర్రావు, నాంది ఫౌండేషన్ స్కిల్స్ అసోసియేట్స్ మల్లేశ్వరి, గ్లోరీ, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జోషిత్‌ను అభినందిస్తున్న దృశ్యం

రాష్ట్రస్థాయి అబాకస్‌లో జోషిత్ ప్రతిభ

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని తాళ్ళపాలెం శ్రీగాయత్రి హైస్కూల్లో మూడు తరగతి చదువుతున్న కలం జోషిత్ రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చాడు. జిల్లా స్థాయి అబాకస్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన జోషిత్ విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలలో పాల్గొని లెవెల్- 3 కేటగిరీలో తృతీయ బహుమతిని సాధించారు. జోషిత్‌కు నిర్వాహకులు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు సోమవారం జోషిత్‌ను అభినందించారు.

రేపు బుచ్చెయ్యపేట మండల సమావేశం

ప్రజాశక్తి-బుచ్చెయ్యపేట : బుచ్చెయ్యపేట మండల పరిషత్తు సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 12న బుధవారం 10.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ వి.విజయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి సర్పంచులు, జడ్పిటిసి, ఎంపిటిసి సభ్యులు, మండల స్థాయి అధికారులు హాజరుకావాలని కోరారు. వివిధ శాఖల అధికారులు పూర్తి వివరాలతో రావాలని, గైర్హాజరైతే శాఖా పరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

శ్రీకృష్ణ ఆలయ నిర్వహణకు విరాళం

ప్రజాశక్తి-మునగపాక : మునగపాకలోని శ్రీకృష్ణ ఆలయం నిర్వహణ నిమిత్తం గ్రామానికి చెందిన పెంటకోట ఆదినారాయణ కుమారులు విజయ్, అజయ్ సోదరులు రూ.50 వేలు విరాళాన్ని సోమవారం అందజేశారు. దేవాలయం ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శాశ్వత నిధి నిమిత్తం గుడి కమిటీ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ సమక్షంలో ఈ విరాళాన్ని అందజేసినట్లు విజయ్, అజయ్ తెలిపారు. కార్యక్రమంలో ఆడారి పరుశురాం, గంగ మహేష్, సూర్య చంద్ర రామారావు, విల్లూరు సోమినాయుడు, పెంటకోట శివ గణేష్, చరకం గణేష్, పోలమరశెట్టి సీతారామరాజు, కర్రి కోటి తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న పెంటకోట విజయ్, అజయ్

బెల్టు షాపులను అరికట్టి

గీత కార్మికులకు న్యాయం చేయాలి

మాట్లాడుతున్న కల్లుగీత కార్మిక సంఘం నేత ఎర్ర దేముడు

ప్రజాశక్తి-అనకాపల్లి

రాష్ట్రంలో విచ్చలవిడిగా ఉన్న మద్యం బెల్టు షాపులను అరికట్టి కల్లుగీత కార్మికులకు న్యాయం చేయాలని ఎపి కల్లుగీత కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బత్తిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. అనకాపల్లి దొడ్డి రామునాయుడు భవనంలో సోమవారం సంఘం ఆఫీస్ బేరర్స్ సమావేశం బత్తిన నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్సైజ్ అధికారులు బెల్ట్ షాపులపై పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడం తప్ప ఆచరణలో వాటిని అరికట్టడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఒక్కో లైసెన్స్ షాపు 20 బెల్ట్ షాపులు గ్రామాల్లో ఉన్నాయని, దీంతో కల్లుగీత కార్మికులకు ఉపాధి అవకాశాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కల్లుగీత కార్మికులకు అన్యాయం జరిగిందన్నారు. మద్యం షాపులు రిజర్వేషన్లు జనవరి 27న నోటిఫికేషన్ ఇచ్చి, ఫిబ్రవరి 5 లోపు దరఖాస్తులు చేసుకోవాలని ప్రకటించి, దరఖాస్తు రుసుము కోసం ఫిబ్రవరి 8వ తేదీ వరకు పొడిగించారని తెలిపారు. అయినా షాపులు కేటాయింపు కోసం డ్రా తీయకుండా నిలుపుదల చేశారన్నారు. దరఖాస్తు రూపంలో కోట్ల రూపాయలు అక్రమంగా వసూలు చేసి, ఎన్నికల కోడ్ సాకుతో దరఖాస్తు చేసుకున్న కల్లుగీత కార్మికులను మోసం చేయడం దారుణమన్నారు. గ్రామాల్లో బెల్టు షాపులకు అక్రమ వేలం వేస్తుంటే సచివాలయ ఉద్యోగులు చోద్యం చూస్తున్నారని, వేలం నిర్వహించిన పంచాయతీల్లో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లాలో పెరుగుతున్న అక్రమ బెల్ట్ షాపులను అరికట్టకుంటే కల్లుగీత కార్మికులను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ గంటా శ్రీరామ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర దేవుడు, కార్యవర్గ సభ్యులు జి.రాము, ఎస్.తాతబాబు, బి.సతీష్, కె.పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-చోడవరం

చోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1979-81లో పది, ఇంటర్ చదివిన విద్యార్థులు సోమవారం వెంకన్నపాలెం రిసార్ట్స్ వద్ద ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ప్రముఖ పాత్రికేయులు, సినీ రచయిత, రాష్ట్ర ప్రభుత్వ నంది అవార్డ్ గ్రహీత అయిన పూర్వ విద్యార్థి డాక్టర్ చింతకింది శ్రీనివాస్‌ను తోటి మిత్రులు సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ చోడవరం నేల పవిత్రమైనదని, చోడవరం గురించి రాసిన కథలే తనను అమెరికా వరకు తీసుకెళ్లాయని చెప్పారు. తన ఉన్నతికి కారణమైన స్వగ్రామం చోడవరం అంటే ఎనలేని ప్రేమ అని చెప్పారు. అనుష్క ప్రధాన పాత్రధారిగా క్రిష్ డైరెక్షన్‌లో నిర్మాణం జరుగుతున్న సినిమాకు కథ సమకూర్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో దేవవర్మ, ఆహార కల్తీ నియంత్రణ అధికారి జివిబి.నందాజీ, రంగరాయ మెడికల్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ రాజేశ్వరి, కృష్ణవేణి, హసీనా, హరిక రామకృష్ణ, శ్రీనివాస్‌రాజు, గుప్తా, లక్ష్మణరావు, బంగారు శెట్టి, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుండి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

రిసార్ట్స్‌లో సమావేశమైన పూర్వ విద్యార్థులు

నిస్సాన్ సర్వీస్ వర్క్‌షాప్ ప్రారంభం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ప్రముఖ కార్ల షోరూం నిస్సాన్ సంస్థ రెండు కొత్త టచ్ పాయింట్‌లను, ఒక షోరూమ్‌ను, అత్యాధునిక సర్వీస్ వర్క్‌షాప్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేసింది. కొత్త ఆరెంజ్ నిస్సాన్ షోరూమ్ వర్క్‌షాప్‌ను సోమవారం తూర్పు నావల్ కమాండ్ చీఫ్ స్టాఫ్ ఆఫీసర్ (పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రియర్ అడ్మిరల్ ఎం.మురళీ మోహన్ రాజు, సీనియర్ అధికారులు, నావల్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ టీమ్ కమోడోర్ అమర్‌జీత్ సలుజా, రీజనల్ మేనేజర్ కెప్టెన్ ఎన్ఆర్ చక్రవర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిస్సాన్ మోటర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సౌరభ్ వత్స మాట్లాడుతూ నిస్సాన్ మోటార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్‌లో తమ కార్యకలాపాలను విస్తరించిందన్నారు. విశాఖలోని షోరూమ్ 4,270 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉందని, నిస్సాన్ వాహనాల శ్రేణిని అన్వేషించడానికి కస్టమర్లకు మంచి అనుభవాన్ని అందిస్తుందని తెలిపారు. సర్వీస్ వర్క్‌షాప్ 11,302 చదరపు అడుగుల విస్తీర్ణంలో 18,100 చదరపు అడుగుల బహిరంగ ప్రదేశంలో విస్తరించి ఉన్నాయి.

నేడు దిబ్బిడి పైడిమాంబ అమ్మవారి పండగ

ప్రజాశక్తి-బుచ్చెయ్యపేట : మండలంలోని దిబ్బిడి గ్రామంలో మంగళవారం పైడిమాంబ అమ్మవారి పండగ జరుగుతుందనిఉత్సవ కమిటీ కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు. గ్రామంలో విద్యుత్ దీప అలంకరణలు చేశారు. ఎడ్ల పరుగు పందాలు, ఏర్పాటు చేశారు. మంగళవారం రాత్రికి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

వైభవ్ 18వ షోరూమ్ ప్రారంభం

ప్రజాశక్తి-యలమంచిలి : బంగారు ఆభరణాల వ్యాపారి వైభవ్ జ్యూయలరీ తమ 18వ శాఖను సోమవారం యలమంచిలి మెయిన్‌రోడ్డులో ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ పీలా రమాకుమారి, వైభవ్ సంస్థల సిఎండి భారత రత్నా మల్లిక రత్నకుమారి గ్రంధి, హోల్‌టైమ్ డైరెక్టర్ సాయి కీర్తన గ్రంధి, సిఈఓ గొంట్ల రాఖాల్, డైరెక్టర్ సింధూరి వెంకటేష్ పాల్గొని వైభవ్ జ్యూయలరీ సేవల్ని కొనియాడారు. ఈ సందర్భంగా వైభవ్ సంస్థ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ జె.రఘునాధ్ మాట్లాడుతూ ఇప్పటికే కోస్తా ఆంధ్రా, తెలంగాణాలో 17 బ్రాంచీలతో వినియోగదారులకు సేవలందించే వైభవ్ జ్యూయలరీ ఇప్పుడు అనకాపల్లి జిల్లా యలమంచిలిలో నూతన బ్రాంచి ప్రాంచి ప్రారంభించడం పట్ల సంతోషంగా ఉందన్నారు.

వైభవ్ షో రూమ్‌ను ప్రారంభిస్తున్న రమాకుమారి

నులి పురుగుల నిర్మూలనతో ఆరోగ్యం

కలెక్టర్ విజయ కృష్ణన్

విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేస్తున్న అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణ

ప్రజాశక్తి-అనకాపల్లి

నులి పురుగుల నిర్మూలన వల్ల ఆరోగ్యం సమకూరుతుందని, పిల్లలందరూ నులిపురుగుల నిర్మూలనకు అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పిలుపునిచ్చారు. జాతీయ నులిపురుగులు నిర్మూలన దినోత్సవం సందర్భంగా అనకాపల్లి పట్టణం జివిఎంసి ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టరు పాల్గొని విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1 సంత్సరం నుండి 19 సంవత్సరాల వయసు లోపల ఉన్న విద్యార్థులందరూ ఒక అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని సూచించారు. ఇప్పుడు పాఠశాలకు రాని వారికి ఈ నెల 17న మరోసారి పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఒ డాక్టర్ పి.రవి కుమార్, జిల్లా కార్యక్రమ అధికారి డాక్టర్ జె.ప్రశాంతి, ఇఇఒ జి.అప్పారావు నాయుడు, జోనల్ కమిషనర్ బివి.రమణ, ఎంఇఒ ఎస్ కోటేశ్వరరావు, పాఠశాల హెడ్ఎం జి.బ్రాహ్మజీ పాల్గొన్నారు.

కశింకోట : మండలంలోని తాళ్ళపాలెం గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను వైద్యాధికారి మనిషా మింగించారు. ఈ కార్యక్రమం వైద్య సిబ్బంది ఎంఎస్వి.ప్రసాద్, పివిఎస్.నర్సింహారావు, పాఠశాల ప్రిన్సిపాల్ గ్రేస్, బి.శ్రీదేవి పాల్గొన్నారు.

కె.కోటపాడు : మండలంలోని అన్ని పాఠశాలల్లోనూ సోమవారం విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఎంపీడీవో సాంబశివరావు, ఎంఈఓ 1, 2 కె.సత్యనారాయణ, డివిడి ప్రసాద్, వైద్య సిబ్బంది పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు మాత్రలు అందజేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

సబ్బవరం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సీతాలక్ష్మి విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. స్థానిక పిహెచ్సి సిబ్బంది జి.రాంబాబు, కె.శాంతకుమారి, ఆశా కార్యకర్త తదితరులు సుమారు 357 మంది విద్యార్థులకు ఈ మాత్రలు వేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బి.లక్ష్మి డాక్టర్ గణేష్ లెక్కల పాల్గొన్నారు.

మునగపాక : మండలంలోని మునగపాక, చూచుకొండ పిహెచ్సిల పరిధిలోని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను సోమవారం పంపిణీ చేశారు. స్థానిక జెడ్పి హైస్కూల్లో ఎంపీడీవో ఎం.ఉషారాణి పిల్లలకు మాత్రలు వేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి బి.దుర్గా ప్రవల్లిక, హెచ్ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు. గుణపర్తిలో చూచుకొండ పిహెచ్సి వైద్యాధికారి ఎస్ ఎస్తేరు రాణి, హెచ్ఎం ఎం జయలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది మాత్రలు పంపిణీ చేశారు.

బుచ్చయ్యపేట : మండలంలోని దిబ్బిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో వి.విజయలక్ష్మి, ఎంఈఓ బి.కాశీ విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేయించారు. కార్యక్రమంలో హెచ్ఎం సత్యారావు, సిహెచ్ఓ రామేశ్వరి పాల్గొన్నారు.

నక్కపల్లి : జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు, కాలేజీ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. 14578 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయనున్నట్లు వైద్య సిబ్బంది తెలియజేశారు. ఎంపీడీవో డి సీతారామరాజు, ఎంఈఓ నరేష్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఈఓపి ఆర్డిఎం శ్రీను పాల్గొన్నారు.

కోటవురట్ల : మండల వ్యాప్తంగా పి.హెచ్.సి సిబ్బంది ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో డీ వార్మింగ్ మాత్రలు అందజేశారు. ఈ సందర్భంగా పిహెచ్సి వైద్యులు సంతోష్ కుమార్ మాట్లాడుతూ, పిల్లలంతా డి వార్మింగ్ మాత్రలు తప్పక తీసుకోవాలని సూచించారు. చిన్న బొడ్డేపల్లి పాఠశాలల్లో ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు పాల్గొన్నారు.

రోలుగుంట : మండలంలోని బుచ్చంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు సోమవారం అల్బెండజోల్ మాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిహెచ్ఇఓ నూకరాజు, హెచ్ఎస్ రమాకాంతరావు మాట్లాడుతూ, తినేముందు కాళ్ళ చేతులు శుభ్రపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సీతమ్మధార : జివిఎంసి మధురానగర్ ఉన్నతపాఠశాలలో నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీని ఆర్బిఎస్కె జిల్లా సమన్వయకర్త డాక్టర్ హరిక సమక్షంలో డిఎంహెచ్ఓ డాక్టర్ .పి.జగదీశ్వరరావు ప్రారంభించారు. పిల్లలకు దగ్గరుండి మాత్రలను మింగించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ, అల్బెండజోల్ మాత్రలను వేయడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవని, కడుపునొప్పి, రక్తహీనత సమస్యల నుంచి విముక్తి కలుగుతుందన్నారు. పిల్లలందరికీ డీవార్మింగ్ చేయాలని, సోమవారం తప్పిపోయిన వారికి 17న మ్యాప్అప్లో పూర్తిచేయాలని సూచించారు. కార్యక్రమంలో శాంతిప్రియ, డిఇఐసి మేనేజర్, హెచ్ఎం, ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

మధురవాడ : నులిపురుగుల నివారణతో ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమని పిహెచ్సి డాక్టర్ ఎస్.ప్రశాంతి అన్నారు. మధురవాడ పిహెచ్సి పరిధిలో డీవార్మింగ్ను ప్రారంభించారు. విద్యార్థి దశ నుండే విద్యార్థులకు చేతుల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని, ఆరునెలలకోసారి అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని సూచించారు.

మాత్రలు వేస్తున్న విశాఖ డిఎంహెచ్ఓ జగదీశ్వరరావు

జాతీయస్థాయి విలువిద్య పోటీలకు తేజేశ్వరరావు ఎంపిక

తేజేశ్వరరావు

ప్రజాశక్తి-పరవాడ : కోల్కతాలో ఈ 13 నుండి 15 వరకు జరుగు జాతీయ స్థాయి విలువిద్య పోటీలలో పరవాడ సంస్కృతి గ్లోబల్ స్కూల్ 8వ తరగతి విద్యార్థి నల్లి తేజేశ్వరరావు ఎంపికయ్యాడు. జనవరి 22 నుంచి 25వ తేదీ వరకు విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జూనియర్ విభాగంలో తేజేశ్వరరావు ఇండియన్ రౌండ్ పాల్గొని కాంస్య పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ మేరకు తేజేశ్వరరావుకు, తర్ఫీదు ఇస్తున్న శిక్షకులు గోవింద్, శివకుమార్లకు పాఠశాల ఛైర్మన్, విశాఖపట్నం ఆర్చరీ సంఘం అధ్యక్షులు పి.సూర్య నారాయణ రెడ్డి, కార్యదర్శి కె.నిశాంత్, సంస్కృతి గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.సీతాలక్ష్మి అభినందనలు తెలిపారు.

వీరాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని వంగలి పంచాయితీ శివారు చినవంగలి గ్రామంలో సోమవారం ఉదయం శ్రీ వీరాంజనేయ స్వామి వారి పసిడి కలశ సహిత విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఉత్సవ కమిటీ, గ్రామ పెద్దలు నిర్వహించారు. పురోహితులు రవితేజ శర్మ ఆధ్వర్యాన పలు పూజలు చేశారు. మధ్యాహ్నం 12 గంటల నుండి భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గవర రాజు, పొట్నూరి అప్పారావు, ముదపాక శంకరరావు, జెట్టి ప్రసాద్, గవర శ్రీను, జెట్టి హేమంత్, జెట్టి సోమేశ్వరరావు, కంద అప్పలస్వామి, జెట్టి అప్పారావు, జెట్టి వాసు, కంద అప్పలస్వామి గొర్లి ఎల్లాజీ, పి.ప్రసాద్, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అంబేద్కర్ కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం పట్టణ సీఐ విజయ్ కుమార్, ట్రాఫిక్ సిఐ వెంకటనారాయణ చేతుల మీదుగా బాబాసాహెబ్ అంబేద్కర్-2025 కేలండర్ను ఆవిష్కరించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళ లర్పించారు. అనంతరం కేకును కట్ చేశారు. ఆర్ఎసిఎస్ శంకరపు చంద్రశేఖర్ ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై ఈశ్వరరావు, ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక జిల్లా అధ్యక్షులు బోని గణేష్, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు రేబాక మధుబాబు, మైలపల్లి పోతురాజు, కోనపల్లి సత్యనారాయణ, సూదికొండ మాణిక్యాలరావు, కోన సంతోష్, బండి అప్పారావు, రామచంద్రరావు, శ్రీనివాసరావు కారు శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన బియ్యం పంపిణీ చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : పేదలకు ప్రస్తుతం చౌక డిపోల ద్వారా అందిస్తున్న నాసిరకం బియ్యం స్థానే నాణ్యమైన బియ్యం పంపిణీ చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కొణతాల హరినాథ్ బాబు సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి సూచించారు. ప్రస్తుతం ఇస్తున్న బియ్యం నాసిరకం కావడంతో ఆ బియ్యాన్ని కార్డు హోల్డర్లు అమ్ముకుంటున్నారని, వాటి స్థానంలో ఒక్కొక్కరికీ నాణ్యమైన బియ్యం మూడు కిలోలు చొప్పున ఇచ్చినా ప్రతి ఒక్కరూ వినియోగిస్తారని తెలిపారు. ప్రస్తుతం చౌక డిపోల ద్వారా ఇస్తున్న బియ్యం, బయట మార్కెట్లో నాసిరకం బియ్యం ఒకేలా ఉంటున్నాయని, బియ్యం అమ్మకాలను కొనుగోళ్లను నియంత్రణ చేయాలని డిమాండ్ చేశారు.

అక్రమ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట, వడ్డాది : మండలంలోని వడ్డాదిలో అక్రమంగా విక్రయిస్తున్న మద్యాన్ని పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకొని ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారు. ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాలు ప్రకారం... వడ్డాది జంక్షన్లో కల్లు దుకాణంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు వచ్చిన ముందస్తు సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి అతని వద్ద నుండి 30 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేశారు. అక్రమంగా మద్యం తరలించినా, విక్రయించినా కేసులు తప్పవని హెచ్చరించారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఐ శ్రీనివాస రావు

పరవాడలో ఇఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలి

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి

ప్రజాశక్తి-పరవాడ

పరవాడలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. పరవాడలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరవాడలో ఈఎస్ఐ ఆసుపత్రి నిమిత్తం ఐదేళ్ల క్రితం భవనం అద్దెకి తీసుకొని కేవలం ఒక్కరోజు కూడా తెరవకుండా అద్దె చెల్లిస్తున్నారని తెలిపారు. ఈఎస్ఐ వర్తించే కార్మికులు వేలాదిమంది ఎన్టిపిసి, ఫార్మాసిటీల్లో పనిచేస్తున్నారని, ఎవరికి ఏ అనారోగ్యం వచ్చినా, ప్రమాదం జరిగిన విశాఖపట్నం వెళ్లవలసి వస్తుందని తెలిపారు. ఇఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చి ఆరు నెలలైనా ఇప్పటికీ కనీస చర్యలు చేపట్టలేదని విమర్శించారు. ఇప్పటికైనా ఈఎస్ఐ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పరవాడలో ఈఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటు చేయాలని, అందుకు స్థానిక ఎమ్మెల్యే కృషి చేయాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు నీలిపల్లి అప్పలనాయుడు, పెంద్యాల రమణ, దొడ్డి అప్పారావు, గొర్లి సన్యాసిరావు, సిద్దినాతి అప్పారావు, ఎన్ తాతారావు పాల్గొన్నారు.

ఈ- శ్రమ్ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : అసంఘటిత రంగంలో పనిచేస్తున్న 16 నుంచి 59 సంవత్సరాల వయస్సు గలవారు కార్మిక శాఖ ఈ- శ్రమ్ పథకంలో చేరుటకు అర్హులని జిల్లా కార్మిక శాఖ ఇన్చార్జి అధికారి వసంతరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కరోనాలో వలస కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు పడిన ఇబ్బందుల దృష్ట్యా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సామాజిక భద్రత కల్పించడానికి ప్రభుత్వం ఈ -శ్రమ్ పథకం అమలు చేస్తుందన్నారు. వ్యవసాయ రంగ కార్మికులు, ఆశా వర్కర్లు, ఇల్లు, దుకాణాల్లో పనిచేస్తున్న కార్మికులు, కొరియర్ బాయ్స్, తోపుడుబండ్ల వ్యాపారాలు, మత్స్యకార, పాల వ్యాపారస్తులు, చేతివృత్తులు, భవన నిర్మాణ కార్మికులు, ఉపాధి హామీ కార్మికులు దీనికి అర్హులని పేర్కొన్నారు. ఈ పథకంలో ఉచితంగా నమోదు చేసుకోవడానికి ఆధార్ కార్డు, దానితో లింక్ అయిన సెల్ ఫోన్ నెంబర్ ఉండాలన్నారు. ఈ పథకంలో చేరిన వారు ప్రమాదవశాత్తు మరణిస్తేనా, శాశ్వత అంగవైకల్యం కలిగినా రూ.2 లక్షలు, పాక్షిక అంగవైకల్యానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందుతుందన్నారు.

క్రికెట్లో విశాఖకు గుర్తింపు తేవాలి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : క్రికెట్ క్రీడాకారులు విశాఖకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని మిలీనియం స్టార్, ప్రముఖ సంఘ సేవకులు కంచర్ల ఉపేంద్రబాబు పేర్కొన్నారు. యువత క్రికెట్లో రాణించడం ద్వారా ఆరోగ్యంతోపాటు మంచి శారీరక దృఢత్వం కూడా చేకూరుతుందన్నారు. ఐదు రోజులుగా ఆంధ్ర యూనివర్సిటీ ఫుట్ బాల్ గ్రౌండ్ వేదికగా ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన క్రిష్ణా కాలేజ్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు పోటీల్లో ఉపేంద్రబాబు పాల్గొని విజేతలకు ఉపకార్ ట్రస్ట్ నుంచి రూ.80 వేల నగదును బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు మార్గంలో పయనించకుండా ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. చదువు తరువాత యువత క్రీడలకే తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. యువతను ప్రోత్సహించడానికి ఉపకార్ ఛారిటబుల్ ట్రస్టు ఎల్లప్పుడూ ముందుంటుందని, ట్రస్ట్ ఛైర్మన్, ఎపిజెయు రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ కంచర్ల అచ్యుతరావు ఎల్లప్పుడూ ముందుంటారన్నారు. కార్యక్రమంలో ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ మేనేజర్ సుధీర్ పాల్గొన్నారు.

ఘనంగా సురేంద్ర పెళ్లిరోజు వేడుకలు

ప్రజాశక్తి-అనకాపల్లి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మన్ మల్ల సురేంద్ర పెళ్లిరోజు వేడుకలు సోమవారం ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. టిడిపి 82వ డివిజన్ ఇంచార్జ్ పోలరపు త్రినాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా కేక్ కట్ చేశారు. అనంతరం సురేంద్ర- కుమారి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆకుల నానాజీ, గైపురి త్రినాధరావు, మనో శీను, ఎస్ భానుచందర్ (అఖి), జొన్నాడ సురేష్, షేక్ రియాజ్, ముప్పడి మణికంఠ, మొల్లి శీను, మళ్ల సురేంద్ర అభిమానులు పాల్గొన్నారు.

దళితులపై దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నిరసన

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:దళితులపై ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు దౌర్జన్యంకు వ్యతిరేకంగా మాల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక అబిద్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఒక రాజ్యాంగ బద్ద పదవిలో ఉండి, అన్యాయంగా దళితులు భూములను లాక్కోవడం, మాట వినకపోతే దాడులు చేయడం దారుణమన్నారు. అన్యాయంగా పేదల పొట్ట కొడుతున్నావన్నారు. దళితుల జోలికొస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తక్షణమే దళితులకు క్షమాపణలు చెప్పి, వారి భూములు వారికే ఇవ్వాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ కన్వీనర్ బొట్ట నాగరాజు , జై భీమ్ రావ్ భారత్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు నేతల నాగేశ్వరరావు, అంబేద్కర్ ఇండియా మిషన్(ఏఐఎం)అనకాపల్లి జిల్లా కో - కన్వీనర్స్ సాల్మన్ రాజు , రావాడ ప్రకాష్, ఏఐఎం జిల్లా యూత్ అధ్యక్షులు అల్లంపల్లి ఈశ్వరరావు , మాల జేఏసీ నాయకులు మద్ర గోపి , మైలపల్లి అప్పారావు, ఏఐఎం నర్సీపట్నం డివిజన్ నాయకులు చెవ్వల నాగేశ్వరరావు, బియస్పి నాయకులు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

నిరసన చేపడుతున్న నాయకులు

అవగాహన కల్పిస్తున్న అనూష

కేన్సర్‌పై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి -నక్కపల్లి :బెస్ట్ క్యాన్సర్, సర్వైకల్, ఓరల్ క్యాన్సర్ (నోటి క్యాన్సర్) పై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని నక్కపల్లి సిహెచ్‌సి వైద్యురాలు, గైనకాలజిస్ట్ అనూష, ఐసిటిఎస్ కౌన్సిలర్ ఆర్ రమణమ్మ సూచించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో డి సీతారామరాజు, ఏపిఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వెలుగు విఓఏలకు ,ఈసి సభ్యులకు క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్యాన్సర్ లక్షణాలు, నివారణ చర్యలపై వివరించారు. ఆయా గ్రామాల్లో స్థానిక ఏఎన్ఎంలతో కలిసి కేన్సర్ లక్షణాలు గల రోగులను నక్కపల్లి ఆసుపత్రికి తీసుకువస్తే వైద్యం అందజేస్తామని డాక్టర్ అనూష అన్నారు. ఎంపీడీవో డి సీతారామరాజు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది కూడా గ్రామస్థాయిలో నిర్వహించనున్న అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఈఓపిఆర్డి శ్రీను పాల్గొన్నారు.

భక్తి గీతాలు ఆలపిస్తున్న భజన బృందం

దుర్గాదేవి ఆలయంలో ఏకాహం

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని ఉపమాక దుర్గాదేవి ఆలయంలో సోమవారం ఉదయం ఏకాహం (భజన) కార్యక్రమాన్ని ప్రారంభించారు .దుర్గాదేవి ఆలయ ఎనిమిదవ వార్షికోత్సవం లో భాగంగా శ్రీనివాస భక్త సమాజం ఆధ్వర్యంలో 24 గంటల పాటు ఏకాహం భజన కార్యక్రమం చేపట్టారు. మంగళవారం ఉదయం 6 గంటలకు ఏకాహం ముగుస్తుంది. భజన సమాజ బృందాలు ఆలపించిన భక్తి గీతాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మంగళవారం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించ నున్నట్లు ఆలయ ధర్మకర్త కొప్పిశెట్టి వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వైభవంగా శూలాల సంబరం

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని సిహెచ్ లక్ష్మీపురం గ్రామంలో సోమవారం శూలాల సంబర మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పద్మశాలీల రామాలయం ప్రాంగణంలో బద్రావతి సమేత భావనాఋషి స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా పురోహితులు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో దంపతులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. కళ్యాణం సందర్భంగా భారీ అన్న సమారాధన కార్యక్రమం చేపట్టారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

విచారణ చేస్తున్న పోలీసులు

వెల్ఫేర్ అసిస్టెంట్‌పై విచారణ

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని సాలిక మల్లవరం పంచాయతీ పొగచెట్లపాలెం గ్రామానికి చెందిన 11 మంది పింఛన్ డబ్బులను జోగుంపేట వెల్ఫేర్ అసిస్టెంట్ ఎం.రాజశేఖర్ అపహరించి అజ్ఞాతంలోకి వెళ్లిన సంగతి తెలిసిందే. ఈ మేరకు గొలుగొండ ఎస్సై పి.రామారావు పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సోమవారం గ్రామంలో విచారణ చేపట్టారు.

మూర్ఛ వ్యాధిపై అవగాహన

ప్రజాశక్తి -రావికమతం:మండలంలో మేడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక ఉపాధ్యాయులు బి.మహాలక్ష్మి నాయుడు, జగన్నాథ నాయుడు అధ్యక్షతన సోమవారం మూర్ఛ వ్యాధిపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్ బి. మహాలక్ష్మి నాయుడు మాట్లాడుతూ మూర్ఛ వ్యాధి అనేది అత్యంత సాధారణమైన దీర్ఘకాలిక మెదడు వ్యాధి, ఇది అన్ని వయసుల వారిని ప్రభావితం చేస్తుందని అన్నారు. సరిగ్గా రోగ నిర్ధారణ చేసి చికిత్స అందిస్తే మూర్ఛ ఉన్న 70 శాతం మంది ప్రజలు ఈ వ్యాధి నుండి విముక్తి పొందవచ్చునని తెలిపారు.ఈ వ్యాధి గురించి సమాజంలో అవగాహన కల్పించడం, రోగుల పట్ల సానుభూతిగా వ్యవహరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన తెలిపారు. ప్రపంచ మూర్ఛ వ్యాధి దినోత్సవం ప్రతి ఏడాది ఫిబ్రవరి రెండవ సోమవారం జరుపుకుంటామని, తెలిపారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు బి. అప్పలనాయుడు, విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న మహాలక్ష్మినాయుడు

రహదారిపై వివాదం

ఘర్షణ పడుతున్న ఇరు గ్రూపులు

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని సిహెచ్. నాగాపురం పంచాయతీ పల్లాపూరు గ్రామంలో ఏళ్ల తరబడి ఉన్న వాటర్ ట్యాంక్‌కు వెళ్లే రహదారిపై సోమవారం వివాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పళ్ళ చిన్నబ్బాయి స్థలానికి ఆనుకొని ఉన్న మంచినీటి పథకం ట్యాంకుకు రహదారి లేదు. దీంతో సదరు స్థల యాజమానిని గ్రామస్తులంతా ట్యాంకుకు రహదారి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో గ్రామ సర్పంచ్ యలమంచిలి రఘురామచంద్రరావు, మాజీ సర్పంచ్ కొలగాని రామారావు, టిడిపి నాయకులు బొప్పన ప్రసాద్, సేనాపతి వరహాలు బాబు గ్రామ పెద్దల సమక్షంలో ట్యాంకు రహదారిపై చర్చించారు. దీంతో భూయజమాని పల్లా చిన్న తన స్థలానికి తూర్పువైపు మూడు అడుగుల మేర స్థలం ఇచ్చేందుకు అంగీకరించారు. గ్రామస్తులు రామాలయం ఆనుకొని ఉన్న పడమర వైపు ప్రాంతాన్ని ఆనుకొని రహదారికి స్థలాన్ని ఇవ్వాలని కోరడంతో స్వల్ప వివాదం చోటుచేసుకుంది. దీంతో కృష్ణదేవిపేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితి సద్దుమణిగించి రెవెన్యూ అధికారుల వద్ద ఈ సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు. దీంతో గ్రామస్తులంతా తహశీల్దార్ పి.శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు.

ప్రహరీ మరమ్మతు పనులు

ప్రజాశక్తి -రావికమతం:మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ఎంపీపీ స్కూల్ సమీపంలో మండల పరిషత్ ప్రహరి గోడకు సోమవారం మరమ్మతులు చేపట్టారు. గత కొంత కాలంగా వర్షానికి బీటలు బారి ప్రహరీ గోడ కూలి పడిపోవడంతో నాటి నుంచి నేటి వరకు ప్రహరీ గోడ మరమ్మతులు జరగలేదు. గోడ లేకపోవడంతో మండల పరిషత్తు ఆవరణలోకి మందుబాబులు రాత్రిపూట ప్రవేశించి మద్యం సేవిస్తున్నారు.5 లక్షల రూపాయలు మండల పరిషత్ నిధులతో మరమ్మతులను చేపట్టడం జరుగుతుందని ఎంపీడీవో వెంకన్నబాబు, మండల పంచాయతీ అధికారి బానోజీరావులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిషత్తు కార్యాలయానికి వెనుక బాగాన ప్రహరీ గోడ పడిపోవడంతో రాత్రి పూట అనేకమంది గుర్తు తెలియని వ్యక్తులు పలు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న సిబ్బంది

భారీ నాగుపాము హతం

ప్రజాశక్తి -రావికమతం: మండలంలో కవగుంట పంచాయతీ శివారు బుడ్డి బంద గ్రామంలో సోమవారం భారీ నాగుపామును హతమార్చారు. బుడ్డి బంద గ్రామానికి చెందిన పర్రె రమణ ఇంటి మరుగుదొడ్డి పక్కన భార్య పర్రె వరలక్ష్మికు నాగు పాము ప్రత్యక్షమైంది.ఆమె భయభ్రాంతులకు గురై వెంటనే భర్త రమణకు వెంటనే సమాచారం అందించడంతో పాములు పట్టే వ్యక్తులు హతమార్చారు.

ప్రోటీన్ పదార్థాలను అందిస్తున్న నిర్వాహకులు

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: స్థానిక శారద నగర్ భగవాన్ శ్రీ సత్య సాయి సేవాసమితి సౌజన్యంతో స్థానిక ఏరియా ఆసుపత్రిలో 75 మంది గర్భిణీ స్త్రీలకు సోమవారం ప్రోటీన్స్ ఆహార పదార్థాలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా సత్య సాయి సేవ సమితి కన్వీనర్ రామకృష్ణ మాస్టారు మాట్లాడుతూ, మానవ సేవయే మాధవ సేవగా సత్య సాయి మాటలకు గుర్తుగా పేద ప్రజలకు అనేక సేవలు అందిస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే ప్రతి నెలా గర్భిణీ స్త్రీలకు ప్రోటీన్ ఫుడ్ అందిస్తున్నామని తెలిపారు. ఇందుకు గాను ఆధపురెడ్డి అప్పలనాయుడు హైమావతి దంపతులు విరాళం అందించారన్నారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవకులు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న డిఇ

రూ.50 లక్షలతో ఏలేరు కాలువ పనులు

ప్రజాశక్తి- కోటవురట్ల: పాములవాక గ్రామంలో ఏలేరు కాలువ పనుల నిమిత్తం 50 లక్షలు మంజూరు చేసినట్లు జీవీఎంసీ డిఈ సతీష్ తెలిపారు. ఈ మేరకు సోమవారం స్థానిక నాయకులు జనార్దన్ , కిల్లాడ శ్రీనివాసరావు, వేచలపు భాస్కర్ రావుతో కలిసి వంతెన పరిశీలన చేశారు. క్షేత్రస్థాయి సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంజనీర్ సతీష్ మాట్లాడుతూ, రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పనులు పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు.

మాట్లాడుతున్న డైరెక్టర్ పరశురాం

త్వరలో సినిమా షూటింగ్

ప్రజాశక్తి కోటవురట్ల: ప్రముఖ సినీడైరెక్టర్ పరశురాం (గీత గోవిందం) సోమవారం కోటవురట్ల మండలం జల్లూరు గ్రామంలో ఒక ప్రైవేట్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. త్వరలో ప్రొడ్యూసర్ దిల్ రాజుతో మూవీ మొదలుకానున్నట్లు, అందుకు కథా పరమైన అంశాలు అన్ని పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు ఎనిమిది సినిమాలకు దర్శకత్వం వహించానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విలేకరులు ఆయనతో ఫోటోలు దిగారు.

సర్పంచ్‌పై చర్యలు

ప్రజాశక్తి - కోటవురట్ల: మాకవరపాలెం మండలం జి.కోడూరు గ్రామ సర్పంచ్ బొడ్డేటి అమ్మాజీ లక్ష్మిని మూడు నెలల పాటు సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. 14వ, 15వ ఆర్థిక సంఘం నిధులు దుర్వినియోగం జరిగినట్లు ప్రాథమిక నిర్ధారణ కావడంతో ఆమెకు షోకేజ్ అందజేసినా స్పష్టమైన సమాచారం ఇవ్వకపోవడంతో కలెక్టర్ చర్యలు తీసుకున్నట్లు ఎంపిడీవో సీతామహాలక్ష్మి తెలిపారు.



తాతయ్యబాబును సన్మానిస్తున్న నిర్వాహకులు

ఆలయం ప్రారంభం

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట: మండలంలోని చిట్టయ్య పాలెం గ్రామంలో పరదేశమ్మ అమ్మవారి నూతన ఆలయాన్ని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు సోమవారం ప్రారంభం చేశారు. ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏంపిటీసి ముచ్చర్ల సత్యవతి మాలినాయుడు, మాజీ సర్పంచ్ దాసరి సత్యారావు, కొత్తపల్లి జగన్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సర్పంచ్ శ్రీనివాసు

సొంత నిధులతో సిసి కెమెరాలు ఏర్పాటు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట: మండలంలోని కేపీ అగ్రహారం గ్రామంలో గ్రామ దేవత నూకాలమ్మ తల్లి ఆలయంలో గ్రామ సర్పంచ్ గోపిశెట్టి శ్రీనివాసు స్వంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఆలయ భద్రతకు స్థానిక ఎస్సై ఏ. శ్రీనివాస్ రావు సూచనల మేరకు కెమెరాల ఏర్పాటు చేశామని సర్పంచ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ దేవర ముసలి నాయుడు, ఏ సోమినాయుడు జి.శ్రీను డి.దాళప్ప, సచివాలయంవెల్ఫేర్ అసిస్టెంట్ వరహాలు, నూకంబికా అమ్మ వారి కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ మెంబెర్స్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మన్యం బంద్ జయప్రదానికి ప్రచార హోరు

-అయ్యన్న వ్యాఖ్యలపై ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలి
-ఆదివాసీ చట్టాల జోలికొస్తే ఊరుకోం - పలుచోట్ల బైక్ ర్యాలీలు

అనంతగిరిలో ర్యాలీ చేపడుతున్న జెడ్‌పిటిసి గంగరాజు

ప్రజాశక్తి - అరకులోయ రూరల్: గిరిజన ప్రాంతం లో గిరిజనేతరులు పెట్టుబడులు పెట్టేందుకు 1/70 చట్టం ఆటంకంగా ఉందని, గిరిజన చట్టాలను సడలించాలని స్పీకర్ అయ్యన్న చేసిన వ్యాఖ్యలపై ఈనెల 11,12 తేదీలలో తలపెట్టిన మన్యం బంద్ విజయవంతం చేయాలని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర పిలుపునిచ్చారు. ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం అరకులోయలోని డిగ్రీ కళాశాల నుండి అరకు వరకు ఆదివాసి అఖిలపక్ష ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి 1/70 చట్టం పై తమ వైఖరి ఏంటో స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు, పెదలబుడు ఎంపీటీసీ దురియా ఆనంద్, డివిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర ప్రసన్నకుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాచిపెంట చిన్నస్వామి, ఆదివాసి పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు చట్టు మోహన్, ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి జి బుజ్జిబాబు, సిపిఎం మండల కార్యదర్శి కె రామారావు, ఆదివాసి గిరిజన సంఘం నేతలు పి రామన్న, కె బుజ్జిబాబు, కొర్ర మగ్గన్న పాల్గొన్నారు.

అరకులోయ రూరల్: 1/70 చట్టం సవరణ చేయాలని స్పీకర్ చింతకాయల అయన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర ప్రభుత్వం వైఖరి స్పష్టం చేయాలని అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు డిమాండ్ చేశారు. అనంతగిరి మండలం బొర్ర గృహాల నుండి డముకు జంక్షన్ వరకు బైక్ ర్యాలీతో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా అనంతగిరి జెడ్పిటిసి గంగరాజు మాట్లాడుతూ, 1/70 చట్టం జోలికొస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో టోకురు సర్పంచ్ కిల్లో మోస్య, సిపిఎం మండల నాయకుడు సోమెల నాగులు, వేంగడ మాజీ సర్పంచ్ సివేరి కొండలరావు, గెమ్మెల దేవన్న, వంతల బుద్రయ్య, గెమ్మెల భీమరాజు, స్వామి పాల్గొన్నారు.

అరకులో ర్యాలీని ప్రారంభిస్తున్న సురేంద్ర

ముంచింగిపుట్టు : మండల కేంద్రంలో నేడు, రేపు నిర్వహించే 48 గంటల బంద్‌తో కూటమి ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలని ఆదివాసి గిరిజన సంఘం నేతలు పిలుపునిచ్చారు. ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలలతో పాటు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ వాహనదారులు సహకరించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షులు ఎంఎం శ్రీను, కార్యదర్శి నరసయ్య, జిల్లా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కొర్ర త్రినాథ్, గాసిరాం దొర, లైకొన్, పాల్గొన్నారు.

చింతపల్లి : బంద్ జయప్రదం చేయాలని చింతపల్లిలో అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు స్థానిక డిగ్రీ కళాశాల నుంచి ర్యాలీ చేపట్టారు. బంద్‌కు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్, చింతపల్లి జడ్పిటిసి పోతురాజు బాలయ్య, సిపిఎం మండల కార్యదర్శి పాంగి ధనుంజయ్, గిరిజన సంఘం మండల కార్యదర్శి సాగిన చిరంజీవి పాల్గొన్నారు.

అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం మద్దతు

ఎంవిపి.కాలనీ : మంగళ, బుధవారాల్లో జరిగే మన్యం బంద్‌కు విశాఖపట్నం జిల్లా అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఎంవిపి.కాలనీలోని గిరిజన భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. 1/70 చట్టంపై స్పీకర్ అయ్యన్న వ్యాఖ్యలు దారుణమైనవని పేర్కొంది. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కటారి శోభన్ కుమార్, గౌరవ అధ్యక్షులు భాక సత్యారావు, సలహాదారులు కిముడు రామారావు, కొక్కుల రామారావు, పిసిహెచ్.రామానాయుడు, బొండా తౌడన్న, ఒలేసి రామలింగం, సభ్యులు జన్ని రామన్న, దేపూరి పూజ్య శేఖర్, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జివిఆర్.మూర్తి, అధ్యక్షులు కిముడు చిన్నంనాయుడు పాల్గొన్నారు.

మద్దతు తెలుపుతున్న సంఘం నాయకులు

ఉపాధి హామీ తనిఖీలపై సమావేశం

ప్రజాశక్తి -రావికమతం: మండలంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ బృందం, మండల స్థాయి అధికారులతో ఎంపీడీవో వెంకన్న బాబు అధ్యక్షతన సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ, ఉపాధి హామీ పనులను సామాజిక తనకీ బృందం మండలంలో ఆయా గ్రామాలలో తనిఖీ నిర్వహిస్తారన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్నందున నిబంధనలు అతిక్రమించి ఆయా గ్రామాలలో రాజకీయ నాయకులతో, ప్రజాప్రతినిధులతో గ్రామ సభలు నిర్వహించరాదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ, సామాజిక తనిఖీ ఎస్ఆర్పి, ఏపీఓ కాశి, ఈజీ కామేశ్వరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఓ

రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

ప్రజాశక్తి -రావికమతం: సొంత భూమి కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేపించుకోవాలని రావికమతం మండల వ్యవసాయ అధికారిని డి.రూప తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ, వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ(డిజిటలైజేషన్) చేయుటకు కేంద్ర ప్రభుత్వం 14 అంకెలతో కూడిన ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య (యూనిక్ ఐ.డి) ను అందించనుందన్నారు. సొంత భూమి కలిగిన రైతులు రైతు సేవ కేంద్రానికి వెళ్లి ఈ రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు.కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ రకాల పథకాలు రైతులు పొందాలంటే నమోదు చేసుకోవాలన్నారు.రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి పట్టాదారు పాసు పుస్తకము, 1బి, ఆధార్ జిరాక్స్ , ఆధార్ లింకు అయిన ఫోను తీసుకొని వెళ్లాలని ఆమె సూచించారు.

పిడిఎఫ్ అభ్యర్థి విజయగౌరిని గెలిపించాలి

ప్రజాశక్తి -రోలుగుంట: ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి పిడిఎఫ్ అభ్యర్థి విజయగౌరిని గెలిపించాలని ప్రజా సంఘాలు నాయకులు సోమవారం రోలుగుంటలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.త్రిమూర్తులురెడ్డి మాట్లాడుతూ పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఉద్యోగ ఉపాధ్యాయులు సమస్యలపైన నీతిగా నిజాయితీగా పని చేస్తార న్నారు. విజయగౌరిని గెలిపించుకుంటే ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కారం దిశగా శాసన మండలిలో మాట్లాడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి పాల్గొన్నారు.

ప్రచారం చేపడుతున్న జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు త్రిమూర్తులురెడ్డి తదితరులు